జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మహాదేవపూర్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టులు కోరారు. సోమవారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లచ్చయ్య యాదవ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ మాధవికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లచయ్య యాదవ్ మాట్లాడుతూ.. చాలాకా లంగా పాత్రికేయ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న మహాదేవపూర్ మండలం పాత్రికేయులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల, స్థలాలు ఇవ్వాలని కోరారు. గతంలో చాలాసార్లు ఇళ్ల స్థలాల కోసం వినతి పత్రాలు ఇచ్చామని, ఇప్పటివరకు ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీనివాస్ మోబిన్ రమేష్ రాజు , మజీద్ జమీల్ సాకేత్ రాజబాబు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీకి ఏ-ప్లస్ గ్రేడ్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ యూనివర్సిటీకి ఏ-ప్లస్ గ్రేడ్ వచ్చినందుకు వీసీ రిజిస్ట్రార్లకు కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అభినందనలు తెలిపింది. సోమవారం విసి చాంబర్ వద్ద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ కు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, ఆర్‌డి ప్రసాద్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వీణ, జరుపుల చందులాల్, స్వప్న ప్రసన్న, లక్ష్మి, డాక్టర్ కల్పన ,దయాకర్, కుమారస్వామి, భాగ్యలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

లేదంటే మరో పోరాటానికి సిద్ధమవుతాం

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-మహబూబాబాద్/హనుమకొండ/భూపాలపల్లి/ములుగు

గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే మరో పోరాటానికి సిద్ధం అవుతామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ హెచ్చరించారు. కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మహబూబాబాద్‌లో భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్య అతిథిగా వెంకటరమణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు నేటికి కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ఏటా రాష్ట్రంలో సుమారు 550 మందికి పైగా ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే 180 మంది చనిపోయారన్నారు. కల్లుగీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంస్థ గీత కార్మిలకు రుణాలు ఇవ్వడం, నీరా తాటి ఉత్పత్తుల శిక్షణా కేంద్రం ఏర్పాటు, నందనంలో 5ఎకరాల భూమి కొనుగోలు తదితర కార్యక్రమాలు చేపట్ట గా ప్రస్తుతం నిర్వీర్యం అయిందన్నారు. స్వరాష్ట్రంలోనూ తగిన బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. తద్వారా ఎలాంటి పథకాలు అమలు కాలేదని, గీత వృత్తిలో అధునీకరణ తీసుకరావడం కాని చేయలేదన్నారు. నీరా కేఫ్‌ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు.గీతవృత్తిదారులకు మోపెడ్‌లు, గౌడబంధుపథకం, సొసైటీలకే లిక్కర్ షాపులు ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ కుల వృత్తులకు రూ.లక్ష ఆర్థిక సహాయం గడువు 15 రోజులు మాత్రమే ఇవ్వడంతో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందక గీత కార్మికులు 13 వేల మంది మాత్రమే ధరఖాస్తు చేసుకున్నారన్నారు. దీనికి మరొక 15రోజులు అవకాశం కల్పించాలని అన్నారు. కల్లుగీత కార్పోరేషన్‌కు 5 వేల కోట్ల రూపాయలు కేటాయించి, తద్వారా నీరా కేంద్రాలు విస్తరింప చేయాలన్నారు. ప్రధానంగా భూమి, కల్లుకు మార్కెట్, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుయమగాని వెంకన్న, గౌని వెంకన్న, బబ్బూరి ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు, పానుగంటి వీరస్వామి, గునిగంటి మోహన్, తండ రామన్న, గుండగాని లింగన్న, శీలం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల ప్రాణాలు : కాపాడాలి

గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించి వారి ప్రాణాలు కాపాడాలని కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బూడిద గోపి కోరారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని కోరుతూ సోమవారం హనుమకొండ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గౌని సాంబయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి హనుమకొండ కలెక్టర్‌కు వినతి పత్రం, గీత కార్మికుల దరఖాస్తులు అందజేశారు. జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్, జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కక్కర్ల బిక్షపతి, జిల్లా గౌరవ సలహాదారుడు బుర్ర రాజన్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జనగాం బిక్షపతి, మండల బాధ్యులు బత్తిని రవీందర్,మండ సంజీవ్,నాగారపు వెంకన్న, ఈసారపు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ భవిష్ మిశ్రాకు వినతి

మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కల్లుగీత కార్మికులందరికి ద్విచక్ర వాహనాలు ,సేఫ్టి మోకులు ఇవ్వాలని, బిసి కుల వత్తిదారులకు ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం సభ్యత్వం ఉన్న గీత కార్మికులందరికి, పేద గౌడన్నలకు ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి వినతి పత్రం అందించారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. యువతకు తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ ఇప్పించి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు ఇవ్వాలని అన్నారు. ఆధునిక నీరా తాటి ఈత ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్నారు. ఓనర్ కమ్ డ్రైవర్ టాక్సీ కార్లు కొని ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన 439 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలన్నారు. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని కోరారు. 560 జీఓ ప్రకారం ధరఖాస్తు చేసుకున్న సొసైటీలకు 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలన్నారు. సొసైటీల నిర్వహణ, వత్తి ఆధునీకరణ పై అధ్యక్షులకు, సభ్యులకు అవగాహన కల్పించేందుకు జిల్లా చైతన్య సభలు నిర్వహించాలని కోరారు.తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బైర గాని కుమారస్వామి, నారగోని ఎల్ల స్వామి, పబ్బ సదయ్య, ఆరెల్లి శంకర్, తాళ్లపల్లి కిరణ్,బొడిగ కొమురయ్య, బత్తిని నారాయణ, దూలం సాయి కష్ణ, పులి కిరణ్, గోపి, యాదగిరి తదితరులున్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి



కల్లు గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు జరుగకుండా సెఫ్టి మోకులు, తదితరవి ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎల్‌ఆర్ పంక్షన్ హాల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ అధికారి విజయ భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలె వారు మాట్లాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, చలోప్రగతి భవన్ నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్, గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,తాళ్లపల్లి నరేందర్ గౌడ్,గడ్డం శ్రీధర్ గౌడ్, పాలకుర్తి రవీందర్ గౌడ్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, జక్కు రాజు గౌడ్,బుర్ర వేణు గౌడ్, మొక్క రాజు గౌడ్, మడ్డి నర్సయ్య గౌడ్,మాచర్ల ఎలంద్ర గౌడ్, బోనగాని సారయ్య వచ్చావాయి సారయ్య గౌడ్, ఎరుకలి గోవిందరాజు లు గౌడ్, పులి రమేష్ గౌడ్, 500 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

గీతా కార్మికులకు వర్తింప చేయాలి

గణపురం : కులవృత్తిదారులకు ఇస్తానన్న లక్ష రూపాయల ఆర్థిక సాయం సభ్యులైన గీతా కార్మికులందరికీ వర్తింప చేయాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రాకు సోమవారం వినతిపత్రం అందించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ బత్తిని శివశంకర్ గౌడ్ జిల్లా నాయకులు భైరగాని కుమార్ స్వామి గౌడ్ నారగాని ఎల్ల స్వామి గౌడ్ పబ్బసదయ్య గౌడ్ అరెల్లి శంకర్ గౌడ్ బత్తిని నారాయణ గౌడ్ బొడిగె కొమురయ్య గౌడ్ తాళ్ల పెల్లి కిరణ్ గౌడ్ దూలం సాయి కష్ణ గౌడ్ పులి కిరణ్ గౌడ్ మండ గోపి గౌడ్ శ్రీపతి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులందరికీ రుణాలు అందించాలి

తెలంగాణ రైతు సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్

నవతెలంగాణ-జనగామ

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికీ రుణాల అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్బీఐ మున్సిపల్ బ్రాంచ్ నెహ్రూ పార్క్ బ్రాంచ్ యూని యన్ బ్యాంక్‌ల ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ లక్ష లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో పెట్టొద్దని, పాత బాకీల కింద రైతుబంధు, ధాన్యం డబ్బులు, ఉపాధి హామీ డబ్బులను జమ చేయకుండా రైతులకు వెంటనే అందజేయాలన్నారు. రెన్యువల్ పేరుతో పాత రుణాలను కొత్త రుణాలుగా మార్చే బుక్ అడ్జస్మెం ట్ విధానం ఆపాలని అన్నారు. రైతులు వ్యవసాయం చేయడానికి ప్రస్తుతం పెట్టుబడి పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతు బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన రైతుబంధు డబ్బులు రైతులకు బ్యాం కర్లు ఇవ్వడం లేదన్నారు. యాసంగిలో పంట నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు రూపాయి అందజేయలేదని అన్నారు. వానాకాలం పెట్టు బడుల కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం బ్యాంకులో ప్రజల వద్ద సేకరించిన డిపాజిట్ల నుండి 18శాతం చిన్న సన్న కారు రైతులకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ, బ్యాంక్ మేనేజర్‌లు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఆర్బీఐ నిబంధనలు అమలు చేయని బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, సహాయ కార్యదర్శి, మరిగడి మాజీ సర్పంచ్, రామావత్ మీట్యా నాయక్, జనగామ పట్టణ అధ్యక్షులు ఉర్సులకుమార్, రైతు సంఘం నాయకులు రామచొక్కం, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, తేజావత్ గణేష్ నాయక్, జిల్లా నాయకులు ప్రవీణ్ మల్లేష్ రైతులు కాసర్ల ఐలయ్య, కర్రె సత్తయ్య, కర్రె సిద్ది మల్లయ్య, మద్దూరు మల్లయ్య, ఐల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



రెండో విడత గొర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని గొల్ల కురుమల నిరసన

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని గొల్ల కురుమలకు వెంటనే రెండో విడత గొర్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గొల్ల కురుమలు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ పాలొటని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా గొల్ల కురుమలు ప్రభుత్వం హామీ మేరకు గొర్రెల పంపిణీ పథకం కోసం డీడీలు తీసి 11నెలలు పూర్తైనా ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయక పోగా కాలయాపన చేస్తుందన్నారు. గొల్ల కురుమలు ప్రభుత్వాన్ని నమ్మి అప్పుచేసి డీడీలు తీశారని వారికి గొర్రెల పంపిణీ చేసి ఆదుకోవాలన్నారు. ప్రతి సభ్యుని ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బో ల్ల రాజాలు యాదవ్, మంగ పేట మండల అధ్యక్షులు నర్సయ్య యాదవ్, నరేందర్ యాదవ్, వెంకటా పూర్ మండల అధ్యక్షులు బెతి ఐలయ్య, బొంత ల శ్రీకాంత్ యాదవ్, ములుగు మండల అధ్యక్షులు ఏల్పుల బుచ్చయ్య యాదవ్, గోవిందా రావు మండల అధ్యక్షులు బలేటి శ్యాములు యాదవ్, ఏటూరు నాగారం మండలం అధ్యక్షులు రమేష్ యాదవ్, తాడ్వాయి మండలం అధ్యక్షులు బక్క రాజ్ కుమార్ యాదవ్, తేజ్ రాజ్ యాదవ్, మల్లయ్య, బెల్లి సాములు, 200మంది గొల్ల కురుమలు పాల్గొన్నారు.

అక్రమంగా పశువుల రవాణా.. పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ -తాడ్వాయి



అక్రమంగా పశువులను కబేళాలకు రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం ఆర్చ్ గేట్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... 46 ఆవులను, 31ఎద్దులు, 17 చిన్న లేగలు మొత్తం 94 పశువులను ఓ వాహనంలో అక్రమంగా కబేళాకు తరలిస్తున్నారు. మేడారం ఆర్చి గేట్ వద్ద ఆ వాహనం వేగంగావెళ్తుండడంతో తాడ్వాయి పోలీసులు వెంబడించి పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డ్రైవర్ గడ్డిపావలా అర్జున్, హైదరాబాద్ కు చెందిన డ్రైవర్ ఎండి అంజద్ ఖురేషీ ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ కంటైనర్‌లో ఉన్న పశువులను భూపాలపల్లి లోని రాంపూర్ పరిధి గోకులం గోశాలకు తరలించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని కర్లపల్లి గ్రామ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సోమ వారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రధా నోపా ధ్యాయులు కల్తీ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులను గ్రంథాలయంలో ప్రత్యేకించి పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. అసంఖ్యాకంగా ఉండే గ్రంథాలు పుస్తకాలు, వార్తాపత్రికలు ఉన్న గ్రంథాలయాలను విద్యార్థులు పెద్దలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చరిత్రలో ఉన్నత స్థాయిలో ఉన్న పెద్దలందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం వల్లే ఆ స్థాయికి చేరుకున్నారని అన్నారు. విద్యార్థులు కూడా గ్రంథాలయాలను వినియోగిం చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్ కార్యాలాయాల ఎదుట సీఐటీయూ ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి/హనుమకొండ చౌరస్తా/ములుగు/వరంగల్



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు బంధు సాయిలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్ కాలనీ, శ్రామిక భవనం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చి తొమ్మిదేండ్లలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచటం లేదన్నారు. 2015లో టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250/ పెంచారన్నారు. కేంద్రం వాటా తన బడ్జెట్‌ను 40శాతం తగ్గిం చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నా యన్నారు. దీంతో ఐసిడిఎస్ సేవలకు అంతరాయం కలుగుతుందన్నారు. 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తిం చాలని, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశ తీర్మానాన్ని నేటికీ అమలు చేయడం లేదన్నారు. సుప్రీం కోర్టు చెప్పినట్టు వారికి వెంటనే గ్రాట్యుటీని చెల్లించాలని అన్నారు.4 లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక చట్టాలన్నింటిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 9ఏండ్లుగా ఖాళీ పోస్టుల భర్తీని చేపట్టలేదన్నారు. 2017 నుండి అంగన్వాడీ ఉద్యోగులకు టీఏ, డీఏలు చెల్లించడం లేదన్నారు. 2018లో కేంద్రం పెంచిన వేతనాలు వేటికీ చెల్లించలేదన్నారు. 2015 నుండి మెనూ ఛార్జీలు పెంచలేదని, సకాలంలో వేతనాలు, బిల్లులు, చెల్లించడం లేదన్నారు. ఆన్‌లైన్‌లో అనేక యాప్‌లు పెట్టి పనిభారాన్ని పెంచుతున్నదన్నారు. ఇటు కనీస వేతనం లేక, అటు సంక్షేమ పథకాలు అమలుకాక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలి.. నూతన జాతీయ విద్యా విధానం2020 రద్దు చేయాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26,000 ఇచ్చి తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. వారి సమస్యల పరిష్కార కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని, మదర్స్ కమిటీలకు చైర్మన్ గా తల్లులను మత్రమే నియమించా లన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాల యంలో అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆకుదారి రమేష్, అడప సంతోష్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ జయప్రద, జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి, జిల్లా కమిటీ సభ్యులు పద్మ, నిర్మల, సెక్టార్ లీడర్స్ పాల్గొన్నారు.

బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి : రాగుల రమేష్

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్(సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ కోరారు. సోమవారం ఐసీడీఎస్‌కు బడ్జెట్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలో నిరసన పాదయాత్ర చేపట్టారు. హసన్‌పర్తి నుండి బీమారం, కాకతీయ యూనివర్సిటీ, నయీమ్ నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు అంగన్వాడీ ఉద్యోగులు నల్ల చీరలు, జాకెట్ల యూనిఫారం తో పాదయాత్ర చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గంటపాటు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. యూనియన్ అధ్యక్షులు ఎన్ శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె రమాదేవి, ప్రధాన కార్యదర్శి పూజారి రమాదేవి, వైస్ ప్రెసిడెంట్ పి శోభారాణి, యు రాజేశ్వరి, సహాయ కార్యదర్శి బుర్ర శశిరేఖ, సురాశి నిర్మల, కే జమున, ఎర్రోళ్ల సరోజన స్వరూప కోశాధికారి కే కరుణ నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలని 10కే-వాక్

ఐసిడిఎస్ బడ్జెట్ లో నిధులు పెంచాలని, అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఉద్యోగ భద్రత, గ్రాట్యూటీ అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీ ఆలిండియా డిమాండ్స్ డే సందర్భంగా ములుగు జిల్లాలో సోమవారం 10 కె వాక్‌ను అంగన్వాడీ సీనియర్ నాయకురాలు రుద్రమదేవి జెండా ఊపి ప్రారంభించారు. జంగాలపల్లిలో నుండి కలెక్టర్ కార్యాలయం వరకు 300 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాదయాత్ర చేసి కలెక్టర్ కార్యాలయం ముందు, డిడబ్ల్యూఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం అదనపు కలెక్టర్ వైవి గణేష్, మహిళా శిశు సంక్షేమ అధికారి ప్రేమలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడారు. 100 శాతం ఉన్న బడ్జెట్ ను 60 శాతానికి తగ్గించి అంగన్వాడి వ్యవస్థను కేంద్రం నిర్వీర్యం చేసిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్, ఉపాధ్యక్షులు కె నర్సింహా చారి, సీఐటీయూ మండలం నాయకులు వేల్పుల మహేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టీ రవి,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజన, కె సమ్మక్క,నాయకులు రుద్రమదేవి, పద్మ రాణి, జమున రాణి, ప్రేమకుమారి, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిం చాలి : ముక్కెర రామస్వామి

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నలుపు రంగు దుస్తులను ధరించి వరంగల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు 10 కిలో మీటర్ల దూరం పాదయాత్రను నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో ఐక్య పోరా టాలకు సిద్ధమని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు నిర్మల సెక్టార్ కమిటీ నాయకులు అనిత జిల్లా కోశాధికారి లక్ష్మి సత్యవతి, అరుణ, ఎస్ నిర్మల, కేతమ్మ, విజయ, వనిత, నిర్మల, సత్యవతి పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవం

మత్స్యకారుల శిక్షణ కోసం మినీ ఆర్‌ఏఎస్, ఆక్వా స్కూల్ ఏర్పాటు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామంలో సోమవారం జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల శిక్షణ కోసం మినీ ఆర్‌ఏఎస్ ఆక్వా స్కూల్ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవిక ఎన్జీవో ఆర్గనైజేషన్ సహకారంతో ఎస్‌విపి ఇండియా వారి ఆర్థిక సహకారంతో స్థాపించినట్లు తెలిపారు. ఆక్వా స్కూల్ మన జిల్లాకు రావటం సంతోషకరంగా ఉందన్నారు. ఈ స్కూల్ నుంచి ప్రతి మత్స్య కారులు శిక్షణ పొంది వారి అనుభవాన్ని ఫీల్డ్ లెవల్లో ఉపయోగించుకొని మత్స్య సంపద పెంపొందించాలన్నారు. మహిళా సంఘాల నిధులను ఉపయోగించుకొని ఈ పద్ధతిలో ప్రయోజనాలు పొందొచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు 9 సంవత్సరాల నుండి ఉచిత చేప పిల్లలను ఇస్తుందన్నారు. ఐఎఫ్ డిఎస్ పథకం కింద ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్, ఇన్సులేటెడ్ ట్రక్స్, వలలు, తెప్పలు చేపల చెరువులు, హేచరీలు రూ.1000 కోట్లతో అమలు పరచారని అన్నారు. మత్స్య సంపద యోజన కింద ప్రతి మత్స్యకారుడు బీమా సదుపాయం ఇతర స్కీములు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎంపీడీవో అరుంధతి. సర్పంచ్ రజిత, ప్రోగ్రాం డైరెక్టర్ జలజీవికా సంస్థ పద్మాకర్, మత్స్య శాఖ అధ్యక్షులు మునిగాల రమేష్, మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, కొండాపురం అధ్యక్షుడు చాడ కష్ణస్వామి, యమన్‌పల్లి అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వసతులతో ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలోపేతం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఆధునిక వసతులతో ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో రెండేండ్లుగా వైద్య వ్యవస్థలో అన్ని రకాల వసతుల ఏర్పా టుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన వైద్య కళాశాల పనులు చివరి దశలో ఉన్నాయని, త్వరలో వైద్య కళాశాల ప్రారంభమవుతుందని అన్నారు. దానికి అవసరమైన అన్ని అనుమతులు సాధించినట్టు తెలిపారు. వైద్య కళాశాలతో పాటు ఆధునిక ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మించామని, ఐసియు కేంద్రాలు, క్రిటికల్ బెడ్ యూనిట్లు, డయాగ్నస్టిక్ హబ్ తదితర ఆధునిక వసతులు కల్పించినట్టు తెలిపారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు, 90 ఆరోగ్య కేంద్రం ఉపకేంద్ర భవనాలను ప్రభుత్వం మంజూరు చేసి నిధులను కటాయించిందని అన్నారు. వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం ద్వారా మరింత విస్తతంగా ప్రజల కు సేవలు అందుతాయని, ఆపద సమయాల్లో రక్తం చాలా కీలకమవుతుందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, ఎటువంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ సమయానికి రక్తం అందుబాటులో ఉంటే మనిషి ప్రాణాలు కాపాడే అవకాశాలు అధికంగా ఉంటాయని అన్నారు. రక్తదానం చేయడమంటే ప్రాణ దానం చేయడంతో సమానమని అన్నారు. ఆరోగ్యక రమైన వ్యక్తి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం జరగదని తెలిపారు. రక్తదానం పై ఉన్న అపోహలు తొలగించేందుకు విస్తతంగా ప్రచారం చేయాలని అధికా రులకు సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమా జానికి విస్తతంగా సేవలు అందిస్తుందని, ఆపద సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తు ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు. భూపాలపల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం భూ కేటాయింపు చేసిందని,



త్వరితగతిన సొసైటీ భవన నిర్మాణం పూర్త వ్వాలని తెలిపారు. భూపాలపల్లిలో వైద్య కళాశాల వస్తుం దని ఎవరు ఊహించలేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు ప్రజలకు ఉచితంగా సేవలు అందించేందుకు అన్ని విభాగాల ప్రత్యేక వైద్యులు మన జిల్లాలో అందుబాటులో ఉన్నారని అన్నారు. వరంగల్ లో అందించే వైద్య సేవలు, హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు భూపాలపల్లిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, కౌన్సిలర్లు, రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కిరణ్, డాక్టర్ ప్రధాన్, కష్ణమోహన్, వైద్యులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బొమ్మాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పీహెచ్‌సీ పరిధి కాళేశ్వరం బొమ్మాపూర్ గ్రామపంచాయతీ సోమవారం లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. అంతకు ముందు ఇంటి ఇంటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవలసిన విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహనా కల్పిస్తూ డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుస్మిత, డాక్టరు జగదీష్,హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం సుశీల, ఆశా వర్కర్స్ స్వప్న శైలజ, రాధిక, యశోద తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను పరిరక్షించుదాం : సీఆర్పీఎఫ్ డీఎస్పీ

నవతెలంగాణ- కాటారం

నాటిన ప్రతి మొక్కను పరిరక్షించేందుకు కృషి చేయాలని సీఆర్పీఎఫ్ డీఎస్పీ కోమల్ ప్రీతి కౌర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోచమ్మ వద్ద సర్పంచ్ నాయిని శ్రీనివాస్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రీతి కౌర్ మాట్లాడుతూ పచ్చని మొక్కలు పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు దోహద పడతాయని అన్నారు. ఇన్‌చార్జి సర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితువు పలికారు. మొక్కలను విరివిగా నాటడం వల్ల పచ్చదనంతో పాటు నీడనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ మత్స్య కృషీ వలుల దినోత్సవం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో సోమవారం జాతీయ మత్స్య కృషీ వలుల దినోత్సవంను మత్స్యకారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి మాట్లాడుతూ... ప్రొఫెసర్ డాక్టర్ హీరాలాల్ చౌదరి అతని సహెూద్యోగి డాక్టర్ అలీకున్ని స్మారకార్థం ఈ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆధునిక ఆక్వాకల్చర్ పరిశ్రమ విజయానికి వారి కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదు రఘు,మత్స్య పారిశ్రామిక సహకర సంఘం అధ్యక్షులు, ములుగు, కంబాల రాజన్న,మత్స్య శాఖ సెల్ అధ్యక్షులు, డోలి రమేష్, మత్స్య పారిశ్రామిక సహకర సంఘం మాజీ అధ్యక్షులు ములుగు, గండి కుమార స్వామి జిల్లా ముదిరాజ్ మహాజన సభ కార్యదర్శి, ఏరువ విజయ్ చంద్రశ్రీ గరిగే రఘు, డోలి సంతు, సాదు రాజు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, కట్ల సమ్మయ్య మత్స్య పారిశ్రామిక సహకర సంఘం అధ్యక్షులు,రామానుజపురం,మత్స్య శాఖ సిబ్బంది రవి కుమార్, మౌనిక, కష్ణ, తదితరులు పాల్గొన్నారు.



బెదిరింపులతో బీఆర్ఎస్‌లో చేరికలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా నాయకులు మధు వంశీ

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తూ అధికార పార్టీలో చేర్చుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్లతిరుపతి జిల్లా నాయకులు మదివంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల పత్రికల్లో 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరికలు తప్పుడు ప్రచారం చేసుకుంటూ బీఆర్ఎస్ నాయకులు పోలీస్ ఉన్నత అధికారులతో బెదిరింపులకు గురిచేస్తూ వారి పార్టీలో చేర్పించుకుంటున్నారని ఆరోపించారు. పోలిస్ యంత్రాంగం అన్ని పార్టీలకు సమానంగా పనిచేయాలని సూచించారు. అధికార పార్టీకి వంత పాడుతూ అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండల పోలీస్ కేవలం అధికార పార్టీ చెందిన నాయకులకి ప్రాధాన్యత కల్పిస్తూ మిగతా పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బందుల గురి చేయడం సరికాదన్నారు. దీనికి కారణం నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అని ఆరోపించారు. మండల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో భూపాలపల్లి నియోజకవర్గం లో రానున్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పోలీసులు, ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు ఎవరు భయపడవద్దని అన్నారు. బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు మండలంలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద మొత్తంలో అభిమాన వర్గం గ్రామ గ్రామాన ఉందని అన్నారు. దీనిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీపై కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. వారి ప్రలోభాలకు తలొగ్గి కాంగ్రెస్ తలొగ్గదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గండ సత్యనారాయణ రావును గెలిపించి తిరుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ డబ్బేట అనిల్ రవీందర్ రెడ్డి చినుముల రాజమౌళి, రాజు కుమార్, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



సామాజిక న్యాయ వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని గంగారం గ్రామపంచాయతీ పరిధి భూపతిపూర్ ఆదివాసి గిరిజన గ్రామంలోని ఆదివాసి విద్యార్థులకు ములుగు జిల్లా సామాజిక న్యాయ వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి సోమవారం నోట్ బుక్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, బలపాలు అందించి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాలుగా పథకాలను అందిస్తుందని, మీ పిల్లలను ఉన్నత చదువులు చదువుకోవడానికి హాస్టళ్లను అందుబాటులో ఉన్నాయని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువును మధ్యలో ఆపేయకుండా ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ మాజీ సర్పంచ్‌లు ముజాఫర్ హుస్సేన్, ఎట్టి సమ్మక్క, బడే రాంబాబు,జిల్లా విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పుల రవీందర్, గ్రామ పెద్దలు తల్లడి లక్ష్మయ్య, నర్సయ్య, తాటి మల్లయ్య, మహిళా నాయకురాలు పట్టం నరసక్కా, తాటి సుశీల, విద్యార్థిని విద్యార్థులు ఆదివాసి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి

గ్రామస్తులకు ఆలయ నిర్మాణ కమిటీ విజ్ఞప్తి

నవతెలంగాణ-గణపురం



పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం పునర్ ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించాలని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం పునః ప్రతిష్టా కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఎంపీటీసీ సభ్యులు మోటపోతుల శివ శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్ సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం తిరుపతి గౌడ్ ,మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,ల్యాదల్ల శంకర్ గౌడ్,గంధం ఓధాకర్, పాశికంటి రామకష్ణ, ఆరుముల్ల ఎల్లస్వామి, దూడపాక దుర్గయ్య, సోన్నాయిల వెంకటేష్, తాళ్లపల్లి హర్షవర్ధన్, చిలువేరు ఓదకర్, దూడపాక శ్రీనివాస్ విరాళాల సేకరణలో భాగంగా, వార్డుల వారీగా విరాళాల పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

నవతెలంగాణ-టేకుమట్ల

గ్రామ పంచాయతీ కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం 5వ రోజు కొనసాగింది. గండ్ర సత్యనారాయణ రావు వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలను శుభ్రం చేసి అద్దంల తీర్చిదిద్ది ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది సిబ్బంది ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 51 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కారోబార్,బిల్ కలెక్టర్లను గ్రామ పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయతీలోని ప్రతి ఉద్యోగికి, కార్మికుడికి కనీస వేతనం 26వేలు చెల్లించాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, గణపురం వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేగొండ :కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిరాదరణకు గురవుతున్నారని, అందులో అత్యధికంగా బలహీన వర్గాల వారే ఉన్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. రేగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ సిబ్బంది సమ్మెకు జీఎస్సార్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసయ్య, నాయకులు కిష్టయ్య, బిక్షపతి సాంబయ్య రవీందర్ చంద్రమౌళి, తిరుపతి, రాజయ్య, శంకరయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మల్లికార్జున్ జోడు ప్రదీప్ కృష్ణ దుర్గయ్య గ్రామపంచాయతీ ఉద్యోగులు గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి, మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడ్వాయి : రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరవధిగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ సమ్మె ఐదవ రోజుకు చేరుకుందని, అయినా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సర్పంచులు కళ్యాణి నరసింహస్వామి మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు సిద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సర్పంచుల ఫోరం



మండల అధ్యక్షుడు కామెడి రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు మండల గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ప్రతినెల వేయడం లేదని, చాలీచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. సమ్మెతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందని, వెంటనే వారి డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింప జేయాలని కోరారు. వివిధ గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ సిబ్బంది అంకం సదానందం మొగిలి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు :గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి,పనికి గుర్తింపు,బద్రత,కనీస వేతనాల అమలు, పీఎఫ్, ఈఎస్ఐ,ప్రమాద బీమా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, సీపీఐ మండల కార్యదర్శి పన్నాల కుమారస్వామి డిమాండ్ చేశారు. మండలంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా ఆమర సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు కేశరవు చెంద్రయ్య, రావుల అంజయ్య కార్మికులు రామిడి శ్రీనివాస్, రామస్వామి, శ్రీకాంత్, హాలీ శేఖర్, బాపు, రాముడు, రాజా, ఓదమ్మ వీరమ్మ పాల్గొన్నారు.

మహదేవపూర్ : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) జేఏసీ ఐదు మండలాల ఇన్‌చార్జి రాజబాబు జిముడ జీపీ సిబ్బంది సమ్మెకు సంఘీబావంతెలిపారు.

గోవిందరావుపేట :పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తుందని బీఎస్పీ ర్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఐదవ రోజు సోమవారం కొనసాగింది. బీఎస్పీ తరపున కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారు. పంచాయతీ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో టిఎస్‌పిఎస్‌సి రద్దు కోసం ఏ విధంగానైతే పోరాటం చేశామో, పంచాయతీ కార్మికుల కోసం కూడా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో బీఎస్పి అధికారం లోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తిస్తామన్నారు. అలాగే సర్పంచ్ లావుడ్య లక్ష్మి భర్త జోగనాయక్ తీరు సరిగా లేదన్నారు. పారిశుద్య కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం సరి కాదన్నారు. కార్మికులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఎస్ఎఫ్ ములుగు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంఘీ సందీప్, బి.వి.ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్ కుమార్ , బివిఎఫ్ కన్వీనర్ గడ్డం ప్రవీణ్, మహేష్, ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

మహాముత్తారం : మహా ముత్తారం ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ సిబ్బంది నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిరాదరణకు గురవుతున్నారని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించకుండా వివక్ష చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంశిరాజ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, మహా ముత్తారం టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మహా ముత్తారం మండల యూత్ ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్. సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ- గోవిందరావుపేట

గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని యూటీఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం 12 గంటలకు, విరామ సమయంలో మండల బృందంతో కలిసి సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రూ.24000 కనీస వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కే రఘురాం, ఎస్ రాజు, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి పాల్గొన్నారు.

డిమాండ్లను నెరవేర్చాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ- కాటారం

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూర్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో పాటించే క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛభారత గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తేనే అవుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచి ఉద్యోగ భద్రతను కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 30 శాతం పిఆర్సి పెంపు అమలు చేయాలని,తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంఏట ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ గడ్డం కవిత, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య నవీన్, జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యూష, జ్ఞానేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-రేగొండ

గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కార్మికుల వేతనాలు పెంచాలని, కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని చేపట్టిన జీపీ కార్మికుల నిరవధిక సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని కేవీపీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలని అన్నారు. జీపి కార్మికులు, ఉద్యోగులు, సిబ్బందికి ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి

డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దళిత బంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ.. దళిత బంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్ది దారులను ఎంపిక చేయాలన్నారు. జీవో నెంబర్ 25



ను సవరించి గహలక్ష్మి పథకాన్ని ప్రతి నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి వర్తింపజేయాలన్నారు. ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న దళితులందరికీ జీవో నెంబర్ 58,59 ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం భూమి లేకపోతే ప్రవేట్ భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి ఇవ్వాలని, భూ పంపిణీకి అసిస్టెంట్ ల్యాండ్ కమిటీని పునరుద్దరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బందులో అక్రమాలకు పాల్పడ్డ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని అన్నారు. దళిత బంధు పథకంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే లబ్ది చేకూరుతుందని, సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయిందని తెలిపారు. అర్హులకు దళితబంధు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్త పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు నేరెళ్ల జోసఫ్, సెగ్గం కుమారస్వామి, రవి,పెద్దమాముల సంధ్య పొన్నగంటి లావణ్య, అనురాధ, సుస్మిత పాల్గొన్నారు.

12న విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- కాటారం

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ కోరారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్యా సంస్థల పరిస్థితి చాలా అధ్వానంగా మారిందని పేర్కొన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గజ్జల కార్తీక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... జులై 12న రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని, పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ





చేయాలని అన్నారు. యూనివర్సిటీలకు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో చేపట్టే బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు రమేష్ చారి, జంపాల పవన్, వెంకటేష్,సుస్మిత, రాధిక, వైష్ణవి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు.



ఆర్జీలు ఆన్లైన్‌లో పెండింగ్ ఉండొద్దు

జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని వాటికి కారణాలు ఉంటే ప్రజలకు తెలియజేయాలని, ఆన్లైన్లో దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్‌తో కలిసి ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 57 అర్జీలు రాగా, అందులో 28 రెవెన్యూ శాఖకు చెందినవి, మిగిలిన 29 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. ఉద్యోగుల హాజరు తప్పనిసరి గా ములుగు వెలుగులో యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆదేశించారు జడ్‌పీ సీఈఓ ప్రసూన రాణి, జిల్లా వైద్యాధికారి ఏ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి, సిపిఓ ప్రకాష్, డి డబ్ల్యు ఓ ప్రేమలత, విద్యాశాఖ అధికారి పాణిని, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, డీఎస్ఓ అరవింద్ కుమార్‌రెడ్డి, డిఎం శ్రీరాములు, డీఆర్‌డీఓ నాగ పద్మజ, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా కార్మిక శాఖ అధికారి, వినోద, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

20న జాతీయ నులి పురుగుల నిర్మూలణ దినోత్సవం

ఈనెల 20న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా నులిపురుగుల నిర్మూలనను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర కమిషనర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా కలెక్టర్ శ్రీకష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులకు జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు, విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ సెంటర్లు,ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ చదువుచున్న విద్యార్థులు 19 సంవత్సరాలు లోపు ఉన్నవారు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య మాట్లాడుతూ... ఆల్బెండజోల్ మాత్రలు వయసుల వారీగా మాత్రలు అందించాలని అన్నారు. భోజనము చేసిన తర్వాత మాత్రమే ఈ మాత్ర వేయాలని, తాగునీరు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల నులిపురుగుల వ్యాప్తిచెందుతాయని అన్నారు. రక్తహీనత, ఆకలి లేకపోవుట, బలహీనంగా ఉండడం, కడుపునొప్పి వికారం విరేచనాలు రావడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆల్బెండజోల్ మాత్ర నులిపురుగుల సంక్రమణ నియంత్రించడంలో సహాయపడుతుందని అన్నారుజ నిత్యం చేతులు సబ్బుతో కడుక్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వైవి గణేష్, ఆర్డీవో రమాదేవి, జిల్లా పంచాయతీ ఆఫీసర్ కె వెంకయ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, విద్యాశాఖ అధికారులు, జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్, ఐసిడిఎస్ మొదలగు జిల్లా అధికారులు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య,ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ హెచ్ఈ సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నిర్భయంగా ఫిర్యాదు చేయండి

జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం జరిగిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 17 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని, లేదా ఆపదలో ఉంటే స్థానిక పోలీసులకు గానీ, డయల్ - 100 కు ఫోన్ చేసి సమస్య తెలపాలని అన్నారు. సమస్యలపై చట్ట పరంగా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సీడీఎంఏ కార్యాలయం వద్ద ధర్నాకు తరలిరావాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా / ఎన్‌జీవోస్ కాలనీ

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.22వేలు, రూ.25 లక్షల బీమా సౌకర్యం ప్రకటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఉప్పలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూలై 12న మునిసిపల్ సీడీఎంఏ కార్యాలయంముందు జరుగు ధర్నాకి వరంగల్ కార్పొరేషన్ నుండి పెద్దఎత్తున కదిలి రావాలని టీఎంఆర్‌పీఎస్, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు బరపట్ల మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వై.బాబు, కార్మికులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

2024-25 విద్య సంవత్సరంలో ఆరవ తరగతి చదివేందుకు వరంగల్ జిల్లా మామునూరు నవోదయ విద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలని పేర్కొన్నారు.మూడు, నాలుగు, ఐదు తరగతులు ప్రభుత్వ, ఏయిడెడ్, ప్రభుత్వ ఆమోదిత విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఆరవ తరగతి చదువుటకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల పుట్టిన తేదీ 2012 జూలై ఒకటి నుండి 2014 జూలై 31 లోపు పుట్టిన వారు అర్హులు, గ్రామీణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో చదువుకున్న వారికి 25 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుంది మామునూర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 80 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు www.navodaya.gov.in ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సేవకుడిగా పనిచేస్తా : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈరోజు హనుమకొండలోని కేయూ ఎంప్లాయిస్ కాలనీలో కాలనీ దర్శన్ లో భాగంగా రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలు ఉంటాయని, అందరిని పరిగణలోకి తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇప్పటివరకు రూ.8 కోట్లతో సిసి రోడ్,డ్రైను మరియు ఇతర అభివద్ధి పనులు చేపట్టమని అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేసానని, మళ్ళీ అవకాశం ఇస్తే మరిన్ని అభివద్ధి పనులు చేస్తానని అన్నారు. కాలనీ వాసులు మరిన్ని పనుల కోసం వినతి పత్రం ఇవ్వగా ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొంత మంది వలసవాదులు ఇక్కడికి వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నేను మీలో ఒక కుటుంబ సభ్యునిగా, సోదరుడిగా అభివద్ధి కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. చేసిన పనులను గుర్తించుకొని ఆశీర్వదించాలని విద్యావంతులకు, మేధావులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజ్, డివిజన్ అధ్యక్షులు నరసింహారావు (చిన్న) కాలనీ అధ్యక్షులు ప్రొఫెసర్ సాయిలు, ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కుసుమానికి ఎమ్మెల్యే నన్నపునేని అండ



నవతెలంగాణ-మట్టెవాడ

ఓ నిరుపేద ఆటోడ్రైవర్ బిడ్డకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అండగా నిలిచారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్‌కు చెందిన ఓ నిరుపేద ఆటోడ్రైవర్ బిడ్డ అడప సౌమ్య నీట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రంలోనే 461వ ర్యాంక్ సాధించింది ఉన్నత చదువులు చదవడానికి ఆర్థికంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న సౌమ్య విషయాన్ని కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాక ర్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గతంలో చదివిన కాలేజ్‌లో ఫీజుకు ఆర్థికసాయం అందించి సర్టిఫికెట్స్ ఇప్పించి అండగానిలిచారు. ఈ సంద ర్భంగా సౌమ్య కుటుంభ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కలి సి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సు ధాకర్, ముఖ్య నాయకులు ఉన్నారు.

అయ్యో కొమురయ్య ..!

ఆస్తులను ఆరగించి బజారున పడేసిన బంధువులు

విషజ్వరంతో అనాథ వృద్ధుడి విలవిల



నవతెలంగాణ-చెన్నారావుపేట

కట్టుకున్న భార్య చనిపోయింది పుత్ర సంతానం అసలు లేదు అయినా చింతించలేదు, నా బలగం బంధువులు ఉన్నారు కదా అని భావించాడు, నా మేడకోడలు చివరి వరకు అండగా ఉండి ఆదుకుంటారని ఉన్న ఆస్తిని అమ్మి ఇచ్చాడు. చివరికి వారే అనాథను చేశారు. చిన్ననాటి నుండి సాది పెద్ద చేసి బంధాలను మరిచి అర్ధాంతరంగా గ్రామ సమీపంలో కూడు, గూడు లేకుండా వదిలేసి ఈఅవమానవీయ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది, స్థానికుల కథల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, ఖమ్మం జిల్లా ఏనుగుమట్ల గ్రామానికి చెందిన పెండం కొమురయ్య రిక్షాలాగుతూ జీవనం కొనసాగించేవాడు, అతనికి సంతానం లేకపోవడంతో భార్య అనారోగ్యంతో బాధపడుతూ కొన్నేళ్లక్రితం చనిపోయింది. ఆర్థికంగా భారం పెరగడంతో గతంలో ప్రభుత్వం దిక్కులేని వృద్ధులకు ఇంటిస్థలం ప్లాట్‌నెంబర్ 303లో 72 గజాల స్థలమును పట్టాచేసి ఇచ్చింది. కొమురయ్య వయసుపై పడడంతో ఉన్నటువంటి ఇంటి స్థలాన్ని ఎక్కడినుండో, అప్పుడప్పుడే మేము నీ బలగం...నీ దూరబంధువు అని వరుసకు మేనకోడల మవుతామంటూ నెలసరి వాటాలు వారీగా సాకుతామంటూ నమ్మ పలికి ఉన్న ఇంటిస్థలాన్ని అంగట్లో సరుకులాగా ఉన్నఫలంగా రూ.7లక్షల అమ్మించారు. అందులో నుండి రూ.1లక్ష ఖర్చులయ్యాయని తదుపరి రూ.6 లక్షలు మేనకోడలకు పంచాడు. చేతనైనంత వరకు కోడళ్ళకు చేదోడు వాదులుగా ఉం టూ అండగా నిలిచాడు. రాత్రిపగలు కళ్ళు కనిపించవు కాళ్ళు మోకాళ్ల నొప్పులు కర్ర సహాయంతో నడిచి నడవలేని స్థితిలో 80 ఏళ్ల కొమరయ్యను గత కొన్ని రో జులుగా మండల కేంద్రంలో రోడ్డు పక్కన కప్పుకునేందుకు కనీసం చెద్దరు లేకుం డా వదిలేసి వెళ్లిపోయారని దీంతో ఖాళీసీసాలు, దారి వెంట తిరుగుతూ ప్లాస్టిక్ పేపర్లు, కవర్లు ఏరుకొని బతుకుతూ బస్టాండులో జీవిస్తున్నాడని వివరించారు. విష జ్వరంతో వృద్ధుడు పడుతున్న బాధను చూస్తే వర్ణాతీతంగా ఉంది అని స్థాని కులు బాధపడుతున్నారు. దిక్కుమొక్కు లేని వృద్ధుడిని అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి అనాథ కొమురయ్యకు ఆశ్రమం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

సాంఘీక సంక్షేమ, మహాత్మ జ్యోతిరామ్ పూలే గురుకులాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. నర్సంపేట పాకాల రోడ్డులో ఇటీవల ఏర్పాటు చేసిన జ్యోతిరామ్ పూలే గురుకులంలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, తరగతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారన్నారు. బెంచీలు లేక నేల మీద కూర్చోల్సాల్సి వస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్‌సీఎం మనోహర్ రెడ్డికి ఫోన్ చేసి పరిస్థితులు తెలియజెప్పే ప్రయ త్నం చేసినా ఫోన్ లిఫ్ట్ చేయలేదని తెలిపారు. నాణ్యమైన భోజనం సదుపాయం కూడా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. దుగ్గొండి పేరిట మంజూ రైన సాంఘీక సంక్షేమ గురుకులాల్లోనూ మెనూ సక్రమంగా అమలు కావడం లేదన్నారు.

నర్సంపేటలో ఉన్న గురుకులాన్ని గురుకులాన్ని చెన్నారావుపేటకు మార్చారని, అక్కడ సరైన వసతి, తరగతి గదులు లేకుండా పోయాయని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకొన ఎస్సీ,ఎస్టీ, బీసీ గురుకులాల్లోని విద్యార్థులకు సరైన వసతి, నాణ్యమైన విద్యా, భోజన సదుపాయాన్ని కల్పించాలని కోరారు. అన్ని గురుకులాలకు సొంత భవనాలను మంజూరు చేయాలన్నారు.

ప్రభుత్వాల మెడలువంచి ఇంటిస్థలాలు సాధించుకోవాలి

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ





నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జక్కలొద్దిలో పేదలు వేసుకున్న ఇండ్లను సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి హలీ సోమవారం సందర్శించారు. సందర్శనకు వచ్చిన ఆమెకు రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ జక్కలొద్దీలో గుడిసెవాసులస్థలంలో ఏర్పాటు చేసిన లైబ్రరీ, ఆస్పత్రి, గుడిసే వాసులు బ్రతుకుతున్న తీరుని తిప్పి చూపించారు. లైబ్రరీలో పుస్తకాలను పరిశీలించిన అనంతరం అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి గుడిసె వాసులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 9 ఏళ్లుగా పేదవాళ్ళకి ఇండ్లు కట్టి ఇవ్వలేదని చెప్పారు. దేశ ప్రధాన మంత్రి దేశంలో పేదలందరికి ఇండ్లు కట్టిస్తానన్న హామీ మాటలకు మాత్రమే పరిమితమైందన్నారు. సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్‌లు అందరికి కట్టిస్తామని చెప్పినా కట్టింది లేదు సచ్చింది లేదన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం లో వేల సంఖ్యలో ప్రజలందరూ చూసి చూసి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ఎవ్వరు అధైర్య పడకూడదు మీ పక్షాన ఎర్రజెండా సీపీఎం పార్టీ ఉంటుందని అందరు ఐకమత్యంతో పట్టాలు వచ్చేవరకు పోరాడుతు మన హక్కులని సాధించుకోవాలన్నారు. దేశంలోనే జక్కలొద్ది భూపోరాటం అన్ని గుడిసె సెంటర్‌లకి ఆదర్శమని కొనియాడారు. మహిళలు పెద్దఎతున్న ఈ పోరాటంలో పాల్గొన్నారని విన్నాను. చాలా సంతోషం అనిపించిందని పోరాటాలను కొనియాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచి మన హక్కులు సాధించుకోవాలే తప్ప మనం చేతులు కట్టుకొని కూర్చుంటే మనకి ప్రభుత్వం ఏమి చేయదన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్, సిపిఎం జిల్లా కార్యదర్శి సి హెచ్.రంగయ్య, జిల్లాకార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, ఉపాధ్యక్షులు రామసందీప్, సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదేలు, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, శాఖ కార్యదర్శులు బక్కి శివ, కొత్తూరి అనిల్, రాజు, కోటన్న, షరీఫ్, శ్యామ్, పూర్ణచందర్, రఘుపతి, కోట విజయ కుమార్, ఉపేందర్, సీఐటీయూ ఆటో యూనియన్ అధ్యక్షులు అనీల్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు దాసారపు అనిల్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మేయర్



నవతెలంగాణ-వరంగల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో అర్బన్ మలేరియా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లడుతూ ప్రజలు నివసించు ఆవాసాల్లో నీటినిల్వలు లేకుండా అవగాహన కలిగించాలని, ఇందుకోసం ప్రతి మంగళ,శుక్ర వారాల్లో కార్పొరేటర్‌లను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపట్టాలని,దోమలు వృద్ధి చెందకుండా ప్రతి ఇంటిలో మేష్‌డోర్లు, దోమతెరలు, శరీర లేపనాలు వినియోగిస్తూ దోమల నివారణ కోసం రిపెల్లెంట్స్ (దోమకాయిల్స్) వినియోగించడం వల్ల దోమ ద్వారా వచ్చు వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉండవచ్చునని, ఎడిస్ దోమ డెంగీవ్యాధి కారకమని,ఈ దోమ పగటి వేళల్లో సంచరించి కుట్టడం వల్ల డెంగువ్యాధి రావడానికి అవకాశం ఉన్నందున పిల్లలు, పెద్దలు పూర్తిస్థాయిలో శరీరాన్ని కప్పి ఉంచిన దుస్తులను ధరించడం, వ్యాధిసోక కుండా శరీర లేపనాలను వాడడం వల్ల రక్షణ పొందవచ్చునన్నారు. అర్బన్ మలేరియా విభాగం ఫాగింగ్ ఆక్టివిటీ, ఆంటీ లార్వా నివారణ కార్య క్రమాలను నిర్వహించడానికి ప్రణాళికబద్ధంగా షెడ్యూలు తయారు చేసుకొని కొనసాగించాలని, వర్షాకాలం సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో యాంటీ లార్వా నిర్మూలన రసాయనాలు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే శంలో సీఎంహెచ్ఓ రాజేష్, మాధవరెడ్డి, హెల్త్‌ఇన్‌స్పెక్టర్‌లు మధుకర్, బలబధ్రరవి, హెల్త్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటాలు



డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విద్యార్థులు,యువత,నిరుద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తూ హక్కులకోసం డీవైఎఫ్ఐ ఉద్యమిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ అందరికీ విద్య అందరికి ఉపాధికై పోరాడేందుకు 1980లో పంజాబ్ రాష్ట్రంలో డివైఎఫ్ఐ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తూ హక్కుల కోసం ఉద్యమిస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో దేశం కోసం ప్రాణాలర్పించిన, అమరవీరుల ఆశయస్ఫూర్తిని కొనసాగించడం కోసం, నవసమాజ నిర్మాణమే లక్ష్యంగా త్యాగం, పోరాటం, పురోభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. కులం, మతం, అసమానతలకు వ్యతిరేకంగా అందరం సమానం అనే భావనను కల్పించి యువతను చైతన్యవంతం చేసేందుకోసం అహర్నిశలు కృషి చేస్తున్న డివైఎఫ్ఐ, దేశంలో రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణను రూపొందించడం కోసం జరుగుతున్న రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 4నుంచి 6 వరకు హనుమకొండలో జరిగే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, ఓర్సు చిరంజీవి, చిట్యాల విజయ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మౌనిక, సలీం రాజు,చిలుక జంపయ్య, మొలుగూరి అశోక్, చామంతి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీకి వ్యవసాయ కార్మిక సంఘం కీలకం

సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



నవతెలంగాణ-హన్మకొండ

వ్యవసాయ కార్మిక సంఘం కమ్యూనిస్టు పార్టీలకు గుండెకాయ లాంటిదని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. సోమవారం తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం బికేఎంయు హనుమకొండ జిల్లా కౌన్సిల్ సమావేశం బాలసముద్రంలోని కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పీకేఎంయు జాతీయ సమితి సభ్యులు మోతిలింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగావారినుద్దేశించి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కమ్యూనిస్టు పార్టీకి గుండెకాయ లాంటిదని ఆ దిశలో జిల్లా నాయకత్వం దీకే యంయును జిల్లాలో నిర్మాణం పెంచాలని సూచించారు. బికేఎంయు భారత కమ్యూనిస్టు పార్టీ మీ ఉద్యమంలో పాలుపంచుకొని సంఘ నిర్మాణంలో మా సహ కారం ఉంటుందని అన్నారు .కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని గతంలో బికేఎంయు అనేక పోరాటాలు చేసి ఉపాధి హామీపథకాన్ని తీసుకు రావడం జరిగిందని నరేంద్రమోడీ ప్రభుత్వం పేద ప్రజల పట్ల వ్యతిరేకనిర్ణయాలు తీసుకుంటూ పేద ప్రజల నోట్లో మట్టికొడుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకో పోతే ప్రజలే గుణపాఠం చెప్తారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మోతె లింగారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సమావేశానికి బికేఎంయు రాష్ట్ర సభ్యులు మునిగాల బిక్షపతి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి కర్రేలక్ష్మణ్, బొట్టు బిక్షపతి, మునిగాల స్వామి, కర్రే మధుకర్, కందుల కవిత, మహేందర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి

జీడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజావాణి ఫిర్యాదుపై సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ మాట్లాడుతూ దరఖాస్తుదారుడు కార్యాలయం చుట్టూ తిరగకుండా వేగవంతంగా పరిష్కరించాలని ప్రతినెల 3వ శనివారం వివిధ విభాగాల అధికారులు ఆయా విభాగ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై సమీక్షించాలని, ఈ-ఆఫీస్ ఫైళ్లు, టప్పు,ఆప్ ద్వారా వచ్చు ఫిర్యాదుల పై రివ్యూ నిర్వహించాలని,వివిధ విభాగాలు సమన్వయంతో పరిష్కరించా ల్సిన సమస్యలను సమష్టి గా పరిష్కరించాలని, పన్ను వసూళ్లకు సంబంధించిన డిమాండ్ నోటీసులను బుధవారంలోగా అందేలా చూడాలని ఒక వేళ అందించని పక్షంలో వాటిని అందజేస్తే కొరియర్, పోస్టు ద్వారా యాజమాన్యాలకు అందజేయ డం జరుగుతుందని,అందజేత సమాచారాన్ని ఎస్ఎంఎస్ రూపంలో తెలియజే యాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కు సంబంధించి నగర పరిస్థితుల గురించి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఇందుకోసం మెప్మా కు సంబంధించి ఎస్ఎల్ఎఫ్ లు, ఎస్‌హెచ్‌జీ బృందాలతో సమావే శాలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు తెలిపేలాప్రోత్సహించాలని, పెండింగ్‌లో ఉన్న డీ-సిల్టేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఏర్పాటు చేసి సబ్బందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిధిలావ స్థలో ఉన్న భవనాల తొలగింపు ప్రక్రియ మొదలు పెట్టాలని, సెల్లార్ లు కల్గిఉన్న యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వాలని, టి.ఎస్ -బిపాస్ పెండింగ్ దరఖాస్తులను డిప్యూటీ కమిషనర్లు మానిటరింగ్ చేయాలని, ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేశారని కమీషనర్ సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ రవీందర్‌యాదవ్, ఇన్చార్జ్ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్,ఆర్ఎఫ్ ఓ పాపయ్య, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణరావు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికి తీయాలి : డిఈవో



నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న సజనాత్మకత వెలికి తీయాలని డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై అన్నారు. మండలంలోని నారాయణగిరి గ్రామంలోని ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో డాక్టర్ అబ్దుల్ హై సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆ పాఠశాలలోని మధ్యాహ్నం భోజ న పథకం అమలు తీరును విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఉపా ధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల ప్రగతిని, వారి వారాంతపు జవాబు పత్రాలను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టారు. పాఠశాలలో జరుగుతున్న మనఊరు-మనబడికి సంబంధించిన అభివృద్ధి పనులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని అందరి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.రాంధన్‌ను అడిగి తెలుసుకున్నారు.

ప్రత్యేక ఆధార్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పట్టణంలోని శంభునిపేట, రంగశాయిపేట పరిసరాల ప్రాంత ప్రజలకు కోసం సోమవారం శంభునిపేట సర్కిల్లోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వరంగల్ డివిజన్ తపాల శాఖ పర్యవేక్షకులు ఎం.నరసింహస్వామి తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ శిబిరంలో ఆధార్ డెమోగ్రాఫిక్ అప్డేట్ క్రింద పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగము, మొబైల్ నెంబర్, ఈ-మెయిల్ బయోమెట్రిక్ అప్డేట్ క్రింద ఫోటో మార్పిడి, చేతివేలిముద్రలు తీసుకోవడం, ఐరిస్ స్కాన్ కొత్త ఆధార్ కార్డు, ఐదేళ్లలోపు ఉన్న పిల్లలకు ఉచితంగా ఆధార్‌కార్డు తీయడం జరుగుతుం దని పేర్కొన్నారు. శంభునిపేట, రంగశాయిపేట వరంగల్ పట్టణ పరిసరాల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. ఈ ఆధార్ ప్రత్యేక శిబిరం విస్తృత ప్రచారం కొరకు సహాయ పర్యవేక్షకులుగా ఎం.సుమన్‌గౌడ్, ఎల్. సైదానాయక్ పనిచేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.వెంకన్న, ఎండి.ఖలీల్, ఎం.రాజబాబు, సంత్ చౌహన్, కే.శ్రీకాంత్, తపాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలి

గ్రీవెన్స్ సెల్‌లో డీవైఎఫ్ఐ ఫిర్యాదు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగిన అక్రమాలపైన విచారణ చేపట్టా లని డివైఎఫ్ఐ, ఏబిఎస్ఎఫ్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌కు గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగులపవన్ కళ్యాణ్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ మాట్లాడుతూ ఐకేపీ నిర్వాహకులు, మిల్లర్లు కలిసి రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఒక్కొక్క రైతుకు రూ.5వేల నుండి రూ.10వేల వరకు డబ్బులు తక్కువ పడ్డాయని, దీంతో రైతులు ఐకేపి నిర్వాహకులను అడగగా మిల్లర్లే కోత విధించాలని తెలియజేసినట్లు తెలిపారు. మిల్లర్లను అడగగా మాకేం తెలియదని అడ్డంగా సమాధానం చెప్పున్నారని అన్నారు. రైతుల డబ్బులను సొమ్ము చేస్కుంటున్న ఐకేపి నిర్వాహకులు, మిల్లర్లపైన సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలనీ కలెక్టర్ గారికి వినతి పత్రం ద్వారా తెలియజేశామన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అక్రమాలకు పాల్పడ్డ వారిపైన చర్యలు తీస్కుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

12 నుండి మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మె



నవతెలంగాణ-వరంగల్

ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినట్టు 2022 నుండి ఏరియర్స్‌తో సహా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజనపథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి జులై 12 వరకు టోకెన్ సమ్మెను చేయడం జరుగుతుందన్నారు. సమ్మెలో భాగంగా సోమవారం అన్నిపాఠశాలలో వంటబంద్‌చేసి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మేరీ, కవిత, ఎల్లమ్మ,రజిని, మంజుల రాజు ప్రభాకరు శ్రీను యాకూబ్ పాషా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిచెట్టిపై నుండి పడి గీతాకార్మికుడికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కాజీపేట

తాడిచెట్టిపై నుండి పడి గీతా కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన ఆదివారం రాత్రి మండలం మడికొండలో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వడ్లకొండ రఘు వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడిపోవడం తీవ్ర గాయాలు కాగా రఘును హనుమకొండలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతున్న రఘును హనుమకొండ జిల్లా కేజీకేఎస్ అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు, మడికొండ సొసైటీ అధ్యక్షుడు బుర్ర రాజన్ బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మడికొండ గౌడ సంఘం పెద్దలు సోమవారం పరామర్శించారు.

12న మానుకోటకు వీహెచ్ రాక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్య క్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు ఈనెల 12న మహబూబాబాద్‌కు విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య తెలిపారు. సోమ వారం మానుకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజయ్య మా ట్లాడారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేరాల లక్ష్మీకట్టయ్య ఫంక్షన్‌హాల్ నందు నిర్వ హించే బీసీల ఆత్మీయసమావేశానికి హనుమంతరావు హాజ రవుతున్నట్లు తెలి పారు. బీసీలు అత్యధికంగా ఈసమావేశానికి హాజరు కావా లని పిలుపునిచ్చారు. ఈవిలేకరుల సమావేశంలో ఓబీసీసెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్నయాదవ్, కిసాన్‌సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్, ఎంపిటిసిల ఫోరమ్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య, ఓబీసీ నాయకులు సీతారాం, పాల్గొన్నారు.

పతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకొని ఉన్నంత స్థాయికి ఎదగాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవీనవీన్‌రావు, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవేందర్‌రావు, మేచరాజుపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం షాగంటి స్వామిలు అన్నారు మండలంలోని మేచరాజుపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ప్రభుత్వం ఉచితంగా అందించే పుస్తకాలను విద్యార్థులకు అందించి గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమము సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేచరాజుపల్లి హైస్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులైన 6 తరగతి నుండి 10 తరగతుల వారిగా చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన నోట్ బుక్స్‌ను అందిస్తున్నామన్నారు విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి రాసుకొని కన్న తల్లిదండ్రులకు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శశి కుమార్ రమేష్ చాంద్ వెంకటేశ్వర్లు కరుణాకర్ సింహాద్రి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి


ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఎర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గంలో ప్రవేశపెట్టిన ఘనత మంత్రి దయాకర్‌రావుకు దక్కుతుందన్నారు. ఈపైలెట్ ప్రాజెక్టుతోపాటు నియోజకవర్గంలోని అడపడుచులందరికి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విడతల వారిగా శిక్షణ అందించి కుట్టు మిషన్ అందజేస్తామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుట్టు మిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, వల్మిడి, ముత్తారం గ్రామాల సర్పంచ్‌లు కత్తి సైదులు, కల్వల భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు ఒంటెలు మాధవి, ముత్తారం గ్రామ పార్టీ అధ్యక్షులు చింతకింది ఉపేందర్, వల్మిడి గ్రామ పార్టీ అధ్యక్షులు పంగ సైదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు వెంకన్నకు పరామర్శ

పాలకుర్తి: మండలంలోని ముత్తారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంపెల్లి వెంకన్న, తల్లి రాంపెల్లి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమ వారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు మతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, జిల్లా జడ్పీ ఫ్లోర్‌లీడర్, పాలకుర్తి జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, చాకలి ఐలమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముత్తారం వల్మిడి గ్రామాల సర్పంచ్‌లు కల్వల భాస్కర్‌రెడ్డి, కత్తి సైదులు, బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు ఒంటెలు మాధవి, ముత్తారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది ఉపేందర్, వల్మిడి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొంగి సైదులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓ కార్యకర్త కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. జనగామ మండలం చీటాకోడూర్ గ్రామానికి చెందిన మారబోయిన రాజు అనారోగ్యంతో బాధ పడుతూ రెండు రోజుల క్రితం మరణించాడు. కార్యకర్తల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం గ్రామానికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. మృతి చెందిన కార్యకర్త పిల్లల భవిష్యత్తు కోసం తన వంత సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, జిల్లేల సిద్దారెడ్డి, కొత్త కరుణాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింహులు, లింగాల నర్సిరెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, మోబె శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు పాల్గొన్నారు.

కొమ్మూరి సంఘీభావం

రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వీపర్స్ శిబిరం వద్దకు శనివారం వెళ్ళి మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 60 జీఓ ప్రకారం స్వీపర్లకు వేతనాలు అందించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గిరిజన ఆచార సాంప్రదాయ పండుగ సీత్లా





పశువుల క్షేమం కోసం లంబాడి గిరిజన పండుగ
ప్రత్యేక పూజా విధానం..జోరుగా ఏర్పాట్లు
తాతలతండ్రుల నుంచి కోనసాగుతున్న ఆచారం

నవతెలంగాణ-బయ్యారం

ప్రత్యేకించి లంబాడి గిరిజనులు ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారి పండుగలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి వారు ప్రకృతిని ప్రేమించడం, పూజించడమే వారి పండుగల పరమార్థం. వారు చేసే ఒకోక్క పండుగా ఓ సందేశాన్ని ఇస్తాయి. ప్రత్యేకించి గిరిజన లంబాడీలు జరుపుకునే సీత్లా పండుగకు ఓ ప్రత్యేకత ఉంది. గిరిజనులు తమ పశుసంపదను రక్షించుకోవడానికి, వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలని గిరిజనులు సీత్లా పండుగను జరుపుకోవడం పూర్వకాలం తమతాత తండ్రులను నుంచి కొనసాగుతుంది. గోర్ బంజారులు ఈపండుగను జరుపుకుంటారు. పెద్ద పుషాల కార్తిలో ప్రతీ గిరిజన తండాల్లో సీత్లా పండుగా కనిపిస్తుంది. ఈ నెల 11వ తేదీ (మంగళవారం) పండుగను జరుపుటకు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ గిరిజన తెగలు కూడా ఈ వేడుకలు నిర్వహిస్తారు. ఈ సీత్లా పండుగను వాడుక బాషలో దాటుడు, భవానీ పండుగ అని కూడా పిలుస్తారు.

లంబాడి గిరిజనుల ప్రత్యేకపూజా విధానం

పునర్వసు (పెద్దపుషాల) కార్తెలో ఏదైనా మంగళవారం సీత్లా మాతను పూజిస్తారు. ఇండ్లలో కాకుండా తండాకు దగ్గరగా ఊరచెరువు ఒడ్డున ఈ పూజలు నిర్వహిస్తారు. పోడవాటి రాళ్ళతో తయారు చేసిన ప్రతిమలతో ఈ ఎడుగురి భవానీలను ఒకే వరుసలో తూర్పున ప్రతిష్ఠస్తారు. భవాని ప్రతిమకు ఎదురుగా 100అడుగుల దూరం లూంకడియా ప్రతిమను భవానీల వైపు చూపేల ప్రతిష్టిస్తారు. ఈవిధంగా ప్రతి సంవత్సరం సీత్లా పండుగ జరుపుకునే సమయానికి భవానీలను ప్రత్యేకంగా అలంకరిస్తారు.

కన్నె పిల్లలతో ఇచ్చే నైవేద్యం ప్రత్యేకత

సీత్లా భవానీ ప్రతిమలకు జాజు పూసి పూవ్వులతో, మామిడి ఆకులతో అలంకిరించి ఒక్కరోజు ముందు జొన్నలు, పప్పు దాన్యాలు కలిపి నాణబెట్టిన తర్వాత తయారైన గుగ్గిళ్ళను తెల్లవారి జరిగే సీత్లా పండుగకు నైవేద్యంగా తీసుకువెళ్తారు. దీనినే ప్రాచీన నైవేద్యంగా వాడుక భాషలో అంటారు. ఈనైవేద్యాన్ని నెత్తిపై పెట్టుకొని డబ్బు మేళ్ళాలతో, నృత్యాలు చేసుకుంటూ ఊరి నుంచి బయలుదేరి సందడిగా సీత్లాభవానీల వద్దకు చేరకుంట్టారు. ఈనైవేద్యాన్ని ప్రత్యేకించి కన్నే పిల్లలచే సీత్లా భవానిలకు సమర్పిస్తారు. సీత్లా పండుగకు తండాల నుంచి మేళతాళాల మధ్య యువతియువకులు పల్లెపాటలతో నృత్యాలు చేస్తూ గొర్రెలు, మేకలను బలి ఇచ్చేందుకు తీసుకువస్తారు. సీత్లా మాతకు తమ ఇంటినుంచి తీసుకువచ్చిన లాప్సి (పాయసం)ను పూజలో ఉంచి గోర్రె పోతులను భవనాల ముందు ఉంచి జారత పట్టించి అనంతరం వాటిని బలిస్తారు. అనంతరం వాటి పేగులను బయటకు తీసి భవానిల ప్రతిమ నుంచి లూంకడియా ప్రతిమ వరకు పరిచి ఇంటి నుంచి తెచ్చిన నీటిని ప్రతిమ మీద పోసి నమస్కరిస్తారు. వారు పోసిన నీటితో లూంకడియా ప్రతిమ ముందున్న గుంత నిండి పొర్లిన తరువాత పశువులను పరిచిన పేగుల పై నుంచి దాటిస్తుంటే పూజారి ప్రాచీన నైవేద్యంను పశువులపై పడెల చల్లుతారు. దీంతో పశువులకు వ్యాధులు రాకుండా ఉంటాయని నమ్మకం.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



గిరిజనులందరూ సీత్లా పండుగను ఒకే రోజున జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం. మరుగున పడుతున్న గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బా ధ్యత నేటి గిరిజన లంబాడి యువతపై ఉంది. సీత్లా ప ండుగ ప్రాముఖ్యతను గుర్తించినప్పుడే తల్లి అనుగ్రహం అందరకి అందుతుంది. సీత్లా పండుగ విశిష్ఠతను ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ గుర్తింపును ఇచ్చే వి ధంగా కృషి చేస్తాను. సీత్లా పండుగ జరుపుకుంటున్న గిరిజన లంబాడీప్రజలందరికీ ప్రత్యేకమైన శుభాకాంక్షలు.

-బానోతు హరిప్రియనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే

సీత్లా పండుగను ఘనంగా జరుపుకోవాలి



సీత్లా పండుగను గిరిజన లంబాడిలందరూ ఆయాప్రాంతాలలో ఒకేరోజు ఘనంగా జరుపుకోవాలని మహబూబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. పెద్దపుషాలకార్తిలో మొదటి మంగళవారంలో ఈపండుగను గిరిజన తండాలలో ఘనంగా జరు పుకోవాలని పిలు పునిచ్చారు. ఈపండుగ లంబాడీల సం స్కృతి, సంప్రాదాయాలను చాటి చెపు తుందన్నారు. ఈసీత్లా పండుగను ప్రభుత్వ గుర్తింపును ఇచ్చేవిధంగా సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరు గుతుందని తెలిపారు.

- ఆంగోతు బిందు, జెడ్పీ చైర్‌పర్సన్, మహబూబాబాద్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో విశ్వ వ్యాప్తమైన తెలంగాణ ఖ్యాతి

తెలుగు వాళ్ళమంతా ఒకచోట కలవడం ఆనందంగా ఉంది
ఎక్కడ ఉన్నా మనమంతా ఒక్కటే అని చాటే గొప్ప సందర్భం
భూమిపై విస్తరించి ఉన్న ప్రతి తెలుగు బిడ్డకు గర్వకారణం
తానా మహాసభల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-తొర్రూరు

అమెరికాలో పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలో నిర్వహిస్తున్న తానా మహాసభలకు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖలమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇతర ప్రజా ప్రతినిధులతో, సినీనటులతో, అహుతులతో, తానా ప్రతినిధులు, ఎన్ఆర్ఐ మిత్రులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. సోమవారం ప్రత్యేకంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి తెలుగు ప్రజలు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధిలో ఎన్ఆర్ఐల పాత్ర, తెలుగు ప్రజలను కలుపుతున్న తానా సభలు వంటి అనేక అంశాల మీద తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే మంత్రిని తానా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మరో వైపు తానా మహా సభలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. తెలుగు ప్రభుత్వాల ప్రతినిధులు, మంత్రులు, తెలుగు వారైన ప్రముఖులు, సినీప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ముఖ్యులు అనేక మంది హాజరయ్యారు. దీంతో అమెరికా పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలో తెలుగుదనం ఉట్టిపడేలా, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఇనుమడింప చేసేలా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఫిలడెల్ఫియాలో పండుగ వాతావరణం నెలకొంది. తానా మహా సభలకు హాజరైన తెలుగు ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. మాకు ఆతిథ్యం ఇవ్వడానికి అమెరికా నలుమూలల నుంచి వచ్చిన తెలుగు ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు. గత 25 ఏళ్లుగా నేను ఎమ్మెల్యేగా పాల్గొనేవాడినని, ఈసారి మంత్రిగా వచ్చానని చెప్పారు. ఈపండుగలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికీ, ఈవేడుకను తెలుగు రాష్ట్రాల్లో మన వాళ్లంతా, ఈభూమి పై వేర్వేరు చోట్ల నివసిస్తున్న తెలుగు వాళ్లంతా ఎంతో ఆసక్తిగా చూస్తున్నారని, ఈతానా మహాసభలు ఎంతో ప్రత్యేకమైనవని, మనం ఎక్కడ ఉన్నా అంతా ఒక్కటే అని చాటే సభలు ఇవి అని పేర్కొన్నారు. మనం ఎక్కడ ఉన్నా మన దేశ భక్తిని, కన్న తల్లి ని, పుట్టిన ఊరిని మరచిపోలేదని చాటే సందర్భంగా వర్ణించారు. మనం ఎక్కడ ఉన్నా మన పనితనంతో ఇక్కడి మన దేశ, రాష్ట్ర, గ్రామాభివృద్ధికి చోదకశక్తులుగా ఉన్నాం. ఉంటాం. దేశ సంపద పెంపులో, నిర్మాణంలో మనమే ముందున్నామన్నారు. ఏదేశమేగినా, ఎందు కాలిడినా, ఏ పీఠం ఎక్కినా, ఎవ్వరేమనినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవము అని చెప్పిన రాయప్రోలు సుబ్బారావు గీతం గుర్తుకు తెస్తున్నాయని మంత్రి ఎర్రబెల్లి అన్నారు.సీఎం కెసిఆర్ అధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని, ఇంకా జరగాల్సిన అభివృద్ధి ఉందని అందుకు మీసహకారం కూడా ఉండాలని ఆయన ప్రవాస భారతీయులను కోరారు. అందరం కలిస్తే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దగలం, ఆ అభివృద్ధి, సంక్షేమ మహాయజ్ఞంలో మనమంతా భాగస్వాములం అవుదాం..ఇందుకు మనమంతా ప్రతిన బూనుదామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నారైలు, తెలుగు రాష్ట్రాల నుండి తరలివెళ్లిన ప్రముఖులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై నివేదికలు ఇవ్వాలి: కలెక్టర్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జిల్లాలో అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో హరింహారం మొక్కలను సంరక్షించాలని, వాటి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆయన కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ఈప్రజావాణిలో రెవెన్యూశాఖకు 41 దరఖాస్తులు రాగా సర్వే ల్యాండ్ ఎడి.కి 11, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 10 విజ్ఞప్తులతో పాటు మొత్తం 69 దరఖాస్తులు ప్రజల నుండి వచ్చాయని కలెక్టర్ వివరించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయడంలో అలసత్వం చూపొద్దని చెప్పారు. ఈకార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓలు మధు మోహన్, కృష్ణవేణి, డీఆర్డీఓ రాంరెడ్డి, జెడ్పీ సిఈఓ వసంత, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ.వేణుమాధవ్, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, డిఇఓ రాము, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజారాణి, మున్సిపల్ కమిషనర్ రజిత, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎకె.మన్సూర్, ఏతేశాం అలీ వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల వినతులను పరిష్కరించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అభిలాషఅభినవ్ అధికారులతో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈప్రజావాణిలో 140దరఖాస్తులను వివిధశాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం ఆదేశించారు. ఈప్రజావాణిలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, డీఈఓ రామారావు, డిహెచ్ఎస్ఓ. సూర్య నారాయణ ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఓపెన్ పదవతరగతి ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ 10వ తరగతి, ఇంటర్‌లో ప్రథమ, ద్వితీయ ప్రవేశాలు నేటి నుండి నుండి ఆగస్టు 10వతేదీ వరకు ప్రవేశాలు పొందవచ్చునని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సీహెచ్. జీవన్ కుమార్ . తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా కారణం చేత పాఠశాల మధ్యలో మానేసిన వారు, రెగ్యులర్‌గా చదువుకోవడానికి వీలు కాని వారు, ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం స్టడీ సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 919908234819, 9701575227 మొబైల్ నెంబర్లకు, స్టడీ సెంటర్ నెల్లికుదురు స్కూల్‌కి వచ్చి సంప్రదించాలన్నారు.

దళితబంధుకై జులై14న దీక్షలకు తరలిరండి

జాతీయ మాలమహానాడు పొలిట్‌బ్యూరో చైర్మన్ భాస్కర్



నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గ కేంద్రాల్లో జులై 14న దళితబంధులో సమన్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న దీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాలమానాడు పోలిట్‌బ్యూరో చైర్మన్ అశోదభాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళితబంధులో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవవిడత దళిత బంధులో మాలలకు సమన్యాయం చేసేలా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలు దీక్షలతో స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని కోరారు. మాలలకు గ్రామాల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని, వెనకబడిన మాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, నాయకులు బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఎంపీడీవో రామకృష్ణయ్య హత్యపై జాతీయ ఎస్సీ కమిషన్‌లో డీబీఎఫ్ ఫిర్యాదు



నవతెలంగాణ-బచ్చన్నపేట

విశ్రాంత ఎంపీడీవో దళితుడైన రామకష్ణయ్య హత్యపై దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ఎస్సీ కమిషన్ లో పిర్యాదు చేసింది. సోమవారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్వర్యంలో రామకృష్ణయ్య కుమారుడు అశోక్, గ్రామస్థులతో కలిసి హైదరాబాదులోని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ పేదల కు భూమి హక్కుల కోసం సమాచార హక్కు చట్టాన్ని సాధనంగా ఉపయోగించి పేదలకు సహకారం అందించాడని గుర్తు చేశారు. ఈహత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే విచారణ అధికారిగా ఉన్న జనగామ ఎసీపీ దేవేందర్‌రెడ్డిని తొలగించి మరో ఎసీపీని విచారణ అధికారిగా నియమించాలన్నారు. ఇప్పటికే ఎస్ఐని సస్పెండ్ చేసినందున నర్మెట సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 12 మంది నిందితులను అరెస్టు చేసినందున హత్యకు కారకులైన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, గుజ్జ సంపత్ రెడ్డి, సతీష్‌రెడ్డి మరో 25 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి, హత్య కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. రామకృష్ణయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

టీపీసీసీ ఎన్ఆర్ఐ ఫసిఫిక్ జోన్ ఇన్‌ఛార్జ్‌గా సందీప్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్ఆర్ఐ (అమెరికా) సెల్‌ను సోమవారం ప్రకటించారు. జనగామ పట్టణానికి చెందిన వంగాల కళ్యాణి-మల్లారెడ్డి దంపతుల కుమారుడు వంగాల సందీప్‌ను ఫసిఫిక్ జోన్‌కు పార్టీ ఇంచార్జిగా నియమించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ ఇటీవల అమెరికా పర్యటనలో కూడా సందీప్ ఏర్పాట్లను పర్యవేక్షించిన విషయం తెలిసిందే. వంగాల కళ్యాణి మూడు పర్యాయాలు వరుసగా కాంగ్రెస్ పార్టీ నుండి జనగామ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. మల్లారెడ్డి చీటాకోడూర్ పిఎసిఎస్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.

అంతిమయాత్రలో పాడె మోసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం స్టేషన్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లెంకలపల్లి వెంకటేశ్వర్లు ఆదివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడు వెంకటేశ్వర్లు కుమారుడు రాజుతోపాటు కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలి యజేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈఅంతిమయాత్రలో ఎంపీపీ చంద్రమోహన్, జడ్పీటిసి శ్రీనాథ్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రంగారావు, మాజీ సర్పంచ్ కన్న యాకయ్య, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఉప సర్పంచ్ ముత్యాల నాగమణిశివకుమార్, కో ఆప్షన్ నజ్జు, మార్కెట్ డైరెక్టర్ హరీష్, మాజీ ఉపసర్పంచ్ రషీ, రాజేష్, వీరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టేకు మొక్కల నరికివేతపై విచారణ

నవతెలంగాణ-తొర్రూరు

పట్టా భూమిలో విలువైన టేకు చెట్లను నరికివేశారని ఆరోపిస్తూ ఇటీ వల బాధితులు ఆందోళన చేప ట్టారు. ఈనేపథ్యంలో డివిజన్ కేం ద్రంలోని మహబూబాబాద్ రో డ్డులోని 229 సర్వే నెంబర్ భూ మిలో ఎకరం 20 గుంటలలో నరికి వేసిన టేకు చెట్లను సోమవారం ఆర్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సర్వేయర్ నవీ న్‌లతో కలిసి తొర్రూరు తహసిల్దార్ నాగేంద్రప్రసాద్‌తో సందర్శించి విచారణ చేపట్టారు. ఎన్ని చెట్లు నరికి వేశారు ఎంత నష్టం వాటిల్లింది అనే అంశాలపై తహసిల్దార్ ఆరా తీశారు. 40 చెట్లు నరికి వేసినట్లు ప్రాథమికంగా రెవెన్యూ అధి కారులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు తూర్పాటి పాండు మాట్లాడుతూ విలువైన భూమిని కబ్జా చేసుకుని అందులో ఉన్న టేకు చెట్లు నరికి వేయడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. 2014 నుంచి 2020 వరకు పట్టాదారులుగా ఉన్న కిన్నెర యా కయ్యకు చెందిన భూమిని ధరణిలోని లోపాలను అవకాశంగా తీసుకొని అక్ర మంగా పలువురు పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమంగా భూమిని ఆక్రమించి, భూమిలో ఉన్న టేకు చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బాధి తులు కిన్నెర శ్రీనివాస్, సమ్మయ్యసమ్మక్క,లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ కమిటీ నియామకం

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

జనగామ ఫార్మసీ కళాశాలలో శనివారం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ కమిటీని నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ చేసిన పోరాటాల వల్ల విద్యార్థుల పలుసమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ఫార్మసి విద్యార్థులకు ఇంతకుముందు అడ్వాన్స్ సప్లమెంటరీ ఉండేదని, ఈప్రభుత్వం వచ్చాక దానిని తీసేసి విద్యార్థుల భవిషత్తుతో ఆడుకుంటుందన్నారు. ఈసెమిస్టర్ నుండి పాతపద్దతిలోనే పరీక్షలు నిర్వ హించాలని డిమాండ్ చేశారు. కళాశాల కమిటీలో అధ్యక్షులుగా ఎం.డి.అమన్, ఉపాధ్యక్షులుగా ఉత్తేజరెడ్డి, రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శులుగా రాంరెడ్డి, పూజ, వికాస్, సౌమ్య గుప్త, సాయికిరన్, కార్యదర్శులుగా రవి, కీర్తిలను నియమించారు.

రేడియో స్టేషన్ లో ప్రోగ్రాం అధికారిని కలిసిన అనౌన్సర్లు



నవతెలంగాణ-హన్మకొండ

ఆకాశవాణి వరంగల్ కేంద్రం కార్యక్రమ నిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించినటువంటి ఇల్లందుల రవికుమార్‌కి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో వరంగల్ రేడియో క్యాజువల్ అనౌన్సర్స్, క్యాజువల్ కాంపెరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి ఘనంగా సన్మానించారు.వారితో పాటు ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం, గౌరవఅధ్యక్షుడు జనార్దన్, కోశాధికారి కుమార్, ఉపాధ్యక్షుడు గాదె శ్యామ్, ప్రచార కార్యదర్శి సందెల కిషోర్, కల్చరల్ కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సతీష్, మాలతి, గడ్డం శోభారాణి, భాగ్యలక్ష్మి, స్వప్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పునియోజకవర్గంలోని 25వడివిజన్ పరిధిలోని 14-1 బ్లాక్‌లోగల సీసీ రోడ్డును కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ డివిజన్లో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణంతో డివిజన్ ముందుకు పోతుందని అన్నారు. డివిజన్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉన్న ప్రజలు తమ దష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు డ్వాక్రాగ్రూప్ మహిళాలు, నాయకులు మస్తాన్, సిరిసిల్ల శ్రీనివాస్, తరుణ్,రాజయ్య, గొండ మోహన్‌సాగర్, పాక కృష్ణ, గోండ కృష్ణ, వీరమల్లు, గోలి విజయ, విమల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి జాతీయస్థాయి పరీక్షలో ర్యాంక్



నవతెలంగాణ-సుబేదారి

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న విద్యార్థి కే.శివ జాతీయ స్థాయిలో నిర్వహించే నిమ్ సెట్ ద్వారా ర్యాంకు సాధించి ఎన్ఐటి వరంగల్‌లో ఎంసీఏ లో సీటు సాధించాడని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య , గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ టీ నాగయ్య, డాక్టర్ రవికుమార్ డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలక్ష్మి విద్యార్థిని అభినందించారు. శివ నిజాంబాద్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామానికి చెందిన వాడు.

దళిత బంధుకు దరఖాస్తుల ఆహ్వానం : ఎంపీడీవో



నవతెలంగాణ-ధర్మసాగర్

షెడ్యూల్ కులాలకు సంబంధించిన వారు దళిత బంధు అప్లికేషన్ నేరుగా ఆఫ్‌లైన్‌లో చేసుకోవాలని ఎంపీడీవో జోహార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితబంధు పథకం కొరకు ధర్మసా గర్ గ్రామ పరిధిలోని షెడ్యూల్డ్ కులానికి చెందిన వారు ఈనెల 12లోపు ధర్మసాగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు దరఖాస్తుదారుని ఫోటో , ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఓటర్ ఐడి మొదలైనవి డాక్యుమెంట్లు జతపరిచబడి ఉంటుందని తెలిపారు. ఈ సదా అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకునే ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి : ఎంసీపీఐ(యూ)



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం భూమిని కాపాడాలని ఎంసీపీఐ(యూ) నాయకులు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ14వ డివిజన్ ఏనుమాముల శివారులో ముసలమ్మ కుంట ఏరియాలో ప్రభుత్వ భూమిని అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలు, కొంతమంది రౌడీలుగా దౌర్జన్యం చేస్తూ ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తక్షణమే కలెక్టర్ స్పందించి అక్కడున్న ప్రభుత్వ భూమిని కాపాడి హద్దులుపెట్టి ఇండ్లు లేని పేద ప్రజలకి 60 గజాల చొప్పున ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు ఐతం నగేష్, కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి గోవర్ధన్ రాజు, కమిటీ సభ్యులు కుమ్మరి అజయ్ కుమార్, అన్నే బోయిన ప్రేమలత, అంగిడి అనూష, ఓని రేణుక, వెంకటేష్, పల్లకొండ హరీష్, బోడ అనూష, భూక్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉడుతగూడెంలో గ్రంథాలయ వారోత్సవాలు



నవతెలంగాణ-ఐనవోలు

జూలై 10వ నుండి 15వ తేదీ వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలు ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవిల ఆధ్వర్యంలో నిర్వహిస్తూ పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. తరగతి గది గ్రంథాలయంలో ప్రదర్శింపబడిన వివిధ రకాల బొమ్మల, కథల పుస్తకాలను పిల్లల ద్వారా చదివించి, విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించి, విద్యార్థులలో ధారళంగా చదవడం,చదివింది అర్థం చేసుకొని రాయడం తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సత్యపాల్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన వనం సుభాష్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, నాయకులు నాగరాజు, రామకష్ణ, రాజశేఖర్, విద్యాసాగర్, చంద్రమౌళి, నవీన్ పాల్గొన్నారు.

జవాను బిడ్డకు సన్మానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థిని జవాను సందెల భిక్షపతి కూతురు సందెల శ్రావ్యను సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఆకుతోట శాంతారాంకర్ణ మాట్లాడుతూ నిరుపేద జవాను కుటుంబంలో జన్మించిన సందెల శ్రావ్య హిమాచల్‌ప్రదేశ్ మండి ఐఐటీలో సీటు సాధించడం మనందరికీ గర్వకారణమన్నారు. అత్యంత పేద కుటుంబంలో జన్మించి కషి పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని తపన, కోరికతో, క్రమశిక్షణతో అనుకున్నది సాధించిందని, ఆమె లాగా విద్యార్థులందరూ చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకట్ రెడ్డి, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, రాధా కుమారి, అరుణ,జ్యోత్స్న, సంధ్యారాణి, సుచిత్ర, సరిత, ప్రవళిక, సిహెచ్.సంధ్య, దేవిక, శతి మొదలగువారు పాల్గొన్నారు.

నాగుర్లకు పరకాల టికెట్ ఇవ్వాలి



నవతెలంగాణ-నర్సంపేట

పరకాల నియోజకవర్గం నుంచి ఆరె కులానికి చెందిన నాగుర్ల వెంకటేశ్వర్లకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగ్లీ శివాజీ కోరారు. సోమవారం ఆర్అండ్‌బీ గెస్టు హౌజ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివాజీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ 2001 నుంచి టీఆర్ఎస్‌లో క్రియాశీలక నాయకత్వం వహిస్తున్న నాగుర్లకు అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి నాగుర్లకు ఇవ్వడం వల్ల తగిన ప్రాధన్యత ఇచ్చినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో సీఎం కేసీఆర్ పలుమార్లు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ హామీ కూడా నెరవేరలేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నాగుర్లకు పరకాల నుంచి టికెట్ ఇచ్చినట్లయితే తమ సామాజిక తరగతికి చెందిన ఓట్లన్నీ మిగతా నియోజకవర్గాలలోని బీఆర్ఎస్ అభ్యర్థులకు వేయించి గెలిపిస్తామన్నారు.

ఈ సమావేశంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండెకారి రంగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వరికెల సాంబారావు, నర్సంపేట, దుగ్గొండి మండలాధ్యక్షులు బెంబిరి మలహాల్‌రావు, లాండె రమేష్, సలహాదారు కల్వాల ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు







నవతెలంగాణ-నెక్కొండ

గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ ఆధ్వర్యంలో జూన్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించే సమ్మెకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు వారికి సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడుతూ జీవో నెంబర్ 51 రద్దు చేస్తూ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అందించాలని ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఉన్న మొక్కవోని ధైర్యంతో తన ప్రాణాలను అడ్డుపెట్టి చిన్న ఊరు నుండి దేశం వరకు సుందరీకరణ వైపు అడుగులు వేయించే మొట్టమొదటి అపారమైన దేశభక్తుడు గ్రామపంచాయతీ ఉద్యోగిఅని చాలీచాలని జీతాలతో మలమూత్రాలను సైతం తీసి వేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులతో ఎట్టి చేస్తున్నారు తప్ప వారి కనీస అవసరలను తీర్చే ప్రభుత్వమే లేదని ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని ఈఎస్ఐ, పిఎఫ్‌లాంటి సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉన్నతమైన విద్యఉన్నవారికి పదోన్నతులు చేపట్టాలని ప్రమాదవశాత్తు చనిపోయిన గ్రామపంచాయతీ సిబ్బందికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కోడ్ ల విధానాన్ని రద్దు చేయా లని వయసు పైబడిన కార్మికుల కుటుంబంలో మరొకరికి అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామపంచా యతీ సిబ్బంది న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని లేని యెడల ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమ్మెకు మద్దతుగా డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు మైదం యాకయ్య, వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముడుసు నరసింహస్వామి సింగం వెంకటలక్ష్మి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది తమ సమస్యల పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఎం పీడీవో కార్యాలయం ఆవరణలో సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, బొబ్బిలి, చిరంజీవి, రాజకుమార్, వెంకన్న, సుమన్, రమేష్, భద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : గ్రామపంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిపి కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ఐలయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వరికోలు రాజయ్య ఉపాధ్యక్షులు జి.రమేష్, సహకార్యదర్శి, సలహాదారుడు స్వామి కోశాధికారి శివకుమార్ కార్మికులు పాల్గొన్నారు.

నడికుడ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్స్, సిబ్బంది నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరికేల కిషన్ రావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనది అని గొంతెమ్మ కోరికలు ఏమీ కోరడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూపాయలు రూ.19వేలు చెల్లించాలి. జీవో 60 ప్రకారము స్వీపర్లకు రూ.15వేలు పెంచాలి. పంపుఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కరోబర్లు, బిల్ కలెక్టర్లకు రూ.19500 చెల్లించాలి. ప్రమాదము జరిగితే మరణించిన కుటుంబానికి రూ.10 లక్షల బీమా చెల్లించాలి. ఈహామీలను నేరవేర్చేవరకు సమ్మె చేస్తున్న సిబ్బందికి తెలంగాణ బిసి రైతు సంఘం పూర్తి మద్దతు ఉంటుందని కిషన్ రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు పర్శ భాస్కర్, ఉపాధ్యక్షులు భోగం రమేష్, కార్యదర్శి మామిళ్ళ రమేష్, సహకారదర్శి శంకర్, కోశాధికారి నాగరాజు, వినయ్ కుమార్ అన్ని గ్రామాల కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు 5లోగా రైతుబీమాకు నమోదు చేసుకోవాలి : ఏవో



నవతెలంగాణ-దుగ్గొండి

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకంలో కొత్త రైతులను చేర్చుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా ఈ సంవత్సరానికి కొత్తగా అర్హులైన వారు నమోదు కావడంతోపాటు లబ్ధిదారుల వివరాల్లో మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అనారోగ్యం లేదా ప్రమాదవశాత్తు, ఇలా ఏ విధంగా మృతి చెందిన బాధిత రైతు కుటుంబానికి రూ.5లక్షల సాయం అందిస్తోంది. రైతుమృతి చెందితే ఆయన కుటుంబానికి భరోసా అందించేందుకు రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. 2018 నుంచి అమలు చేస్తున్న ఈ పథకానికి అవసరమైన ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తోంది. రైతు మృతి చెందితే కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ఏఈవోలు, ఏవోకు సమాచారం ఇస్తే క్షేత్రస్థాయిలో విచారించి పరిహారం అందిస్తారు.

రైతు బీమా పొందడానికి అర్హతలు

రైతుకు చెందిన పొలానికి సంబంధించిన పట్టా పాసుపుస్తకం కలిగిఉండాలని, ఆధార్ కార్డులో వయసు 18 నుంచి 60ఏళ్ల ఉండాలని, ఈ ఏడాది జూన్18 పట్టా పాసు పుస్తకం పొందిన రైతులు మాత్రమే అర్హులన్నారు.రైతులు వారే స్వయంగా కార్యాలయానికి వెళ్లి అధికారి సమక్షంలో దరఖాస్తు అందజేయాలి. పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా జిరాక్స్ లను ఆగస్టు 5వ తేదీలోగా అందజేయాలి.

వివరాలు అందజేయాలి : సిహెచ్.దయాకర్, ఏవో



కొత్తగా పట్టా పాసుపుస్తకం పొందిన రైతులు, రైతు బీమా కొరకు ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. సరియైన ధృపత్రాలతో వ్యవసాయ అధికారు లకు దరఖాస్తులు అందజేయాలన్నారు.

సీఎం సంకల్పంతో పోడు భూములకు యజమాన్య హక్కు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతోనే పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు, ఆదివాసీలకు భూయజమాన్య హక్కులను కల్పించారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.మండలంలోని గంగిరేణి గూడెం, కాత్రపల్లి, సాధోనిపల్లి, సూర్యనాయక్ తండా గ్రామాలకు చెందిన గిరిజనులకు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 64 ఎకరాల పొడు భూముల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్రజ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన, ఆదివాసులకు భూయాజమాన్య హక్కు కల్పించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గిరిజనులకు గిరివి కాసం కింద సాగు నీటి కోసం బోర్లు వేయడం జరుగుతుందన్నారు. గిరిజనులకు కల్పించిన హద్దుల వరకు సాగు చేసుకోవాలని, అడవులను, చెట్లను నరుకుతూ సాగు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వసంత, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతాలక్ష్మారెడ్డి, సర్పంచులు శానం మంజుల పరమేష్, ఒంటేరు వనమ్మ వీరస్వామి, పొడమేకల మమత సంపత్, భూక్య రమేష్, ఎంపిటిసి అజ్మీర ఉమా రఘు సింగ్ పాల్గొన్నారు.

న్యాక్ ఏ ప్లస్‌తో కేయూకు ఎంతో ప్రయోజనం : వీసీ టి.రమేష్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ యూనివర్సిటీకి న్యాక్‌బృందం ఏ ప్లస్ కేటాయించడం పట్ల యూనివర్సిటీ వైస్‌ఛాన్సర్ తాటికొండ రమేష్ హర్షం వ్యక్తంచేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ కి న్యాక్ ఏ ప్లస్ రావడానికి సహకరించిన అందరికీ కతజ్ఞతలు తెలిపారు. నాక్ గుర్తింపుతో యూనివర్సిటీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఫండింగ్ రావడంతో పాటు విద్యార్థులకు బ్రైట్ ఫ్యూచర్ కల్పించే కోర్సులను ప్రవేశపెట్టేందుకు అవకాశం లభించిందన్నారు. సెవెన్ పాయింట్ స్కేల్ లో 3.27 స్కోర్ సాధించిందని త్వరలో మనం దీనికి సంబంధించిన సర్టిఫికేట్‌ను అందుకుంటము, మొట్టమొదటి సారిగా డ్యూయల్ మోడ్‌లో ఉన్న విశ్వవిద్యాలయంగా కాకతీయ యూనివర్సిటీ ఉందని న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి విరివిగా ఫండ్స్, నూతన ప్రాజెక్ట్ లు పొందటానికి వెసులుబాటు వస్తుంది, దీనితో పాటు విదేశీ సంస్థల తో ఒప్పందాలకు, ఫాకల్టీ, విద్యార్థులు మార్పిడి లకు అవకాశం ఉంటుందన్నారు. ఒక సంతోషకరమైన విషయం కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్ర చరిత్రలోని మొట్ట మొదటి సారిగా క్యాటగిరి 1 కింద చట్ట బద్ధ సంస్థలనుంచి స్వయం ప్రతిపత్తి పొందేదుకు దూర విద్యకేంద్రనికి అవకాశం ఏర్పడుతుంది, కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్రం ఇక నుంచి నేరుగా యూజీసీ డీఈబీ నుంచి నేరుగా నూతన కోర్సు లు అప్రూవల్ పొందవచ్చు.

గ్రేడ్ పొందటంలో విశేషంగా కృషి చేసిన డీన్‌లు, విభాగాదిపతిలు, ప్రిన్సిపాల్‌లు, పరిపాలన అధికారులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

కడిపికొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కడిపికొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సాదినేని వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బొమ్మరబోయిన శ్రీనివాస్ తెలిపారు. హన్మకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండలో ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు సంఘం గౌరవ అధ్యక్షుడు సాదినేని దుర్గయ్య, సాదినేని శ్రీనివాస్, నాయిని దశరథం, జిర్ర అయిలయ్యల ఆధ్వర్యంలో మోపా సభ్యుల సహకారంతో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా సాదినేని వెంకటేశ్వర్లు మూడుసార్లు వరుసగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి ఎన్నికల తుది జాబితాను ప్రకటించారు. అధ్యక్షుడిగా సాదినేని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సాధినేని సుధాకర్, గందసిరి తిరుపతి, సాదినేని కుమారస్వామి, నాయిని ప్రభాకర్, సాధినేని కిశోర్, ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన వేణుగోపాలస్వామి, కోశాధికారిగా అల్లం రవిందర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

మేరులందరికీ లక్ష ఆర్థిక సహాయం అందించాలి



నవతెలంగాణ-నెక్కొండ

మండల మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ ఎన్నికల పరిశీలకులు కీర్తి నిత్యానందం, ఎన్నికల అధికారి కొత్తకొండ విద్యాసాగర్ మేరులు ప్రకటించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం మాజీ అధ్యక్షుడు, జిల్లా ఎన్నికల ఇంచార్జ్ పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూ. మేరు కుల స్తులు తమ కులవృత్తి అయిన టైలర్ పనిపై ఆధారపడి బీదరికం లో జీవిస్తున్నారని,తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఇవ్వబోతున్న ఒక లక్ష రూపాయల బీసీ ఆర్థిక సహాయాన్ని నెక్కొండ మండలంలో దరఖాస్తు చేసుకున్న మేరు కులస్తులందరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విధంగానే 50 ఏళ్ల నిండిన మేరు కులస్తులకు ఆసరా పించన్లు మంజూరు చేయాలని, ఉచితంగా జుకి,పెద్దమేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ స్కూల్స్, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నెక్కొండ మండల మేరు సంఘం కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. మండల మేరు సంఘం అధ్యక్షుడుగా కీర్తి వెంకటే శ్వర్లు మేరు, ప్రధాన కార్యదర్శి గా కొత్తకొండ గణేష్ మేరు, కోశాధికారి గా గూడూ రు సాంబమూర్తి మేరు, ఉపాధ్యక్షుడుగా సంగ లక్ష్మణ్, తాళ్ల సంతోష్, పెం డ్యాల పెరుమాండ్ల స్వామి, పెండ్యాల సత్యం,సంగ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే బట్టరాజుల అభివృద్ధి

డిఎస్‌పి కూరపాటి రాజశేఖర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలోని బట్టరాజు (భట్రాజు)లు ఐక్యంగా ఉంటూ అభివృద్ధిసాధించాలని డీఎస్‌పీ కూరపాటి రాజశేఖర్ రాజు అన్నారు. సోమవారం కాశిబుగ్గలోని స్టాండర్డ్ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ బట్రాజు సంఘం సమావేశం దయాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బట్టరాజుల కుల భవిష్యత్తు, వారి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ అన్ని రంగాలలో మేధాశక్తిని కలిగిన మన జాతి కలిసి కట్టుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారు డాక్టర్ జయవీర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి కృష్ణాకర్ రాజులు పాల్గొన్నారు.

శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-శాయంపేట

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు సోమవారం మం డల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మోకాళ్లపై నడిచి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా యూత్‌నాయకులు మాట్లాడుతూ సిరికొండ హయాంలో భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కొప్పుల జోగంపల్లి గ్రామాల మధ్య 7 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని, మాందారిపేట నుండి రాజుపల్లి మీదుగా మల్లంపల్లికి బిటీ రోడ్డు నిర్మాణం, కుల సంఘాలకు కమ్యూనిటీ భవనిర్మానాలు, దేవాలయాలు, మధుసూదనాచారి హయంలో జరిగాయని తెలిపారు. నియోజకవర్గంలోని మండలాలు అభివద్ధి చెందాలంటే మధుసూదన చారికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అరికిల్ల విజయ్, కొత్తగట్టు సాయికష్ణ, అడుప ప్రభాకర్, బెరుగు రాకేష్, గుర్రం ఆకాష్, బుర్ర విజయ్, అశోక్, గణేష్, సత్యనారాయణ, రవి, భరత్, పద్వి, సారయ్య పాల్గొన్నారు.

ఆర్థికచేయుతలో రజకులకు ప్రాధాన్యతనివ్వాలి

జెడ్పీ చైర్‌పర్సన్‌కు విన్నవించుకున్న రజకులు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవత్తులకు చేయూతనివ్వడానికి ప్రకటించిన బీసీ కార్పొరేషన్ రుణాలలోరజకులకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని రజక సంఘం మండల అధ్యక్షులు జాలిగపు అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిని మర్యాదపూర్వకంగా రజక సంఘం నాయకులు కలసి పుష్పగుచ్ఛం అందించి రజకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ శాయంపేట మండలంలో బీసీఏ కేటగిరిలో రజక కులస్తులు అధికంగా ఉన్నారని, కులవృత్తులకు ఆర్థిక చేయూత ఇవ్వటంలో రజకులకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ సంస్థలలో కాంట్రాక్టు పనులను రజక సంఘానికి కేటాయిస్తూ జీవో నెంబర్.112 తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు నడిగొట్టు సాంబయ్య, కొత్తపెల్లి రవీందర్, పున్నం సదానం దం, పున్నం అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని కొత్తగా పట్టేదారు పాస్ పుస్తకాలను పొందిన 55 సంవత్సరాలు దాటని రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జి ఏఓ శ్రీనివాస్ తెలిపారు. బీమా కోసం రైతులు పట్టేదారు పాసుపుస్తకం ,ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్సను మండల కేంద్రంలోని రైతు వేదికలలో గల వ్యవసాయ కార్యాలయంలో ఏ ఈ ఓ లకు అందజేయాలని ఆయన సూచించారు.

నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి

నవతెలంగాణ-మట్టెవాడ

గత వారం రోజులుగా నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయని అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్న కూరగాయల ధరలను ప్రభుత్వాలు నియంత్రించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి అన్నారు. డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన కూరగాయల ధరలను తగ్గించాలని కోరుతూ వరంగల్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో మహిళలతో కలిసి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కూరగాయల ధరలు చుక్కలను చూపిస్తున్నాయని సామాన్యుడు కొనలేని స్థాయిలో మండి పోతున్నాయని అన్నారు. సగటు ర కూలికి దినసరి క 200 రూపాయలకు మించి దొరకని పరిస్థితి ఉందని కూలికి మించిన రేట్లు టమాట, పచ్చిమిర్చి కిలో 150 రూ ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

సగటు కూలీలు కూరగాయలను కనుక్కొని తినే పరిస్థితిలో లేదని పప్పులు, నూనెల ధరలు రూ.150 రూపాయలకు కిలో తక్కువ లేదని రోజువారి కూలీల పరిస్థితి అత్యంత దుర్భరంగా తయారయ్యిందని పెంచిన గ్యాస్ డీజిల్ ధరలతో సతమతమవుతున్న పేద బడుగు జీవులు పచ్చడ మెతుకులతో రెండుపూటలే భోజనం చేస్తున్నారని పెరిగిన కూరగాయల ధరలు ములిగే నక్కపై తాటిపండు పడ్డట్టుఅయిందని అన్నారు. పెరిగిన ధరలు దేశంలో పేదరికం మరింత పెంచుతున్నాయని ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి వరంగల్ జిల్లాలో ఉద్యమాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో రామ సందీప్ జిల్లా కమిటీ సభ్యులు, స్వాతి అనూష, రాజేష్, చిరంజీవి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ పెట్టాలని కార్పొరేటర్ రాజు వినతి



నవతెలంగాణ-హనుమకొండ

గ్రేటర్‌వరంగల్ పరిధిలోని శాయంపేట ప్రధాన రహదారి రోడ్డును కాంట్రాక్టర్ వంశీకృష్ణ.. గత ఏడాది నుండి వదిలివేయడంతో గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సోమవారం కమిషనర్ బాషాను 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వంశీకృష్ణ కాంట్రాక్టర్ పనిని మధ్యలో ఆపివేయడంతో కంకర పైకివచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. వెంటనే...కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి.. వేరే కాంట్రాక్టర్ కు పనులు అప్పగించేలా రీటెండర్ కాల్ ఫర్ చేయాలనీ కోరారు. డివిజన్‌కు మున్సిపల్ కార్మికులను కూడా పెంచాలని కమిషనర్‌ను కోరారు.

లక్క పురుగుల నియంత్రణ చర్యలు చేపట్టాలి : ఎంపీపీ

నవతెలంగాణ-ఖానాపురం

ప్రైవేట్ ఎఫ్‌సిఐ గోదాము నుండి బయటికి వచ్చే లక్క పురుగులను వెంటనే తగు చర్యలు చేపట్టి నియంత్రించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు అన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఎఫ్‌సిఐ గోదామును సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎఫ్‌సిఐ గోదాం మేనేజర్‌తో మాట్లాడి లక్క పురుగుల నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎఫ్‌సిఐ గోదాము యాజమాన్యం సరైన సమయంలో లెక్కపురుగుల నియంత్రణ చర్య లు చేపట్టకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎంపీపీ వెంట ఉప సర్పంచ్ మేడిద కుమార్,సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య,సోషల్ మీడియా మండలకన్వీనర్ దాసరి రమేష్, యూత్ నాయకులు గంగాపురం రాజు, నాయకులు తరాల శ్రీనివాస్, కుందనపల్లి సుధాకర్, గంగాపురం అనిల్, తరాల నరేష్, మల్లెబోయిన రమేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలి

కలెక్టర్ సిక్తాపట్నాక్‌కు గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ పరిధి ఎల్లాపూర్ శివారులోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలను కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో పాటు ఆర్‌డీఓ వాసుచంద్ర, తహశీల్దారు బండి నాగేశ్వర్‌ను సోమవారం ఆయా కార్యాలయాలలో కలిసి వినతి పత్రం అందజేశారు. 2018లో అప్పుడు ఉన్నటువంటి అధికారులు గ్రామస్తులకు చెరువు శిఖాలు ఎల్లాపూర్ గ్రామానికి సంబంధించి ఎవరు చేయకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. కాలానికి అనుగుణంగా ఇట్టి శిఖం భూములను దున్నుకునే దళిత నేరుపేదలతో పాటు ఉన్నత వర్గాలకు చెందిన వారు కూడా శిఖం భూములను అనుభవిస్తున్నారని తెలిపారు. అదే సమయంలో కబ్జాదారులు కూడా ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అసైన్డ్ భూములకు రేట్లు పెరగడంతో కొంత మంది కబ్జాదారులు కబ్జా ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేసి దానితోపాటు అర్హులైన నిరుపేదలకు రెండు ఎకరాల చొప్పున దున్నుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. ఆ భూమి సాగు చేసుకోవటానికి తప్ప అమ్ముకోవడానికి వీల్లేదు కనుక నిరుపేదలు తిండికోసమైన కష్టపడి సేద్యం చేసుకుంటారని తెలిపారు. ఇట్టి విషయాన్ని అధికారులు ఆలోచించి మునుముందు శిఖం భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్, క్రయ విక్రయాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెలిసోజు బుజ్జి రాములు, ఉపాధ్యక్షులు నేదునూరి రాజమౌళి, సహకార్యదర్శి ఎండి.షేక్ బాబ్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజర్ ఎర్ర, కార్యవర్గ సభ్యులు ఆర్.తిరుపతి, జి.రవీందర్, వి.రమణచారి, చిన్న రాజయ్య పాల్గొన్నారు.

ప్రకృతిని పూజించే గిరిజన బంజారా పండగ సీత్లా

ప్రపంచ వ్యాప్తంగా జూలై 11న సీత్లా పండుగ - పట్టణాల్లో సైతం సీత్లా కొలుస్తున్న గోర్ బంజారాలు





నవతెలంగాణ-వరంగల్

ప్రకటిని పూజించే పండుగ సీత్ల పండుగను లంబాడీ గిరిజన ప్రజలు ఘనంగా నిర్వహించుకొనున్నారు.దేవత పశు సంపద కోసం, పశువుల ఆరోగ్యం కోసం తండా సౌభాగ్యం కోసం సీత్ల భవాని పూజ చేయడం లంబాడీల ఆనవాయితీ. కలరా, కరోనా వంటి మహమ్మారులు ప్రబలకుం డా కాపాడుతుందని బంజారాల నమ్మకం. తండాలో ఏ కార్యక్రమం జరిగినా పెళ్ళి, పుట్టుకలు, చావులు, పండుగలు అయినా సామూహికంగా తండా పెద్దలే జరిపించేవారు. పెళ్ళి అయితే ఆ తండాలో ఉన్న ప్రతి ఒక్కరూ కలిసిపోయేవారు. ఇంటిల్లిపాదీ భోజనం చేసేవారు. ప్రతి మనిషితంతులో పాల్గొనాల్సిందే. పాటలతో లంబాడీలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు. ఏడు దేవతల సీత్లా, మేరమ, తల్జా, మంత్రల్ఫింగ్ర, ధ్వాళ్ అంగళ్యం, మహాకాళి, తండాలో ఉన్న పశువులు, గొర్లు, మేకలు, కోళ్ల, పశుసంపద పెరగాలని, దూళ్ళకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని క్రూర మగాల బారిన పడకుండా ఉండాలని అటవీ సంపద తరగకూడదని, సీత్ల తల్లికి మొక్కులు తీర్చుకుంటారు.సీత్ల భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఇటువంటి పండుగ తెలుగు పండుగల్లో లేదు. ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటు తుంది. ఈ పండుగ పంటపొలాలు సాగు చేసే ప్రారంభంలో ప్రారంభమవుతుంది. దీనిని ఆషాఢ మాసంలో రెండవ మంగళవారం జరుపుతారు. ఇది ప్రతీసంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితే. ఇదే గోర్ లంబాడీల మొదటి పండుగా ఈ పండగలో భాగంగా తండాల సరిహద్దుల్లోని పొలిమేర, కూడలి వద్ద సీత్ల భవానిని ప్రతిష్టిస్తారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు, మేకలతో, మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకుని నత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు.. ఈ క్రమంలో అందరు కలిసి పాటలు పాడుతారు.

సీత్ల భవాని దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు, లాప్సిపాయసం సమర్పిస్తారు. కోళ్ల మేకలను బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అలా చేయడం వల్ల పిల్లలు ఆరో గ్యంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండు తాయని బంజారా నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్దమనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదగా కార్యక్రమం నిర్వహిస్తారు. ఎక్కువ పశు సంపద వృద్ధి చెందాలనీ, తండా ప్రజలందరినీ దేవత సల్లగా ఉండేలా దీవించాలనీ, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదనీ, ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలనీ తండావాసులు వారి పశువులను ఒకే చోట చేర్చి అందరూ కలిసి భవాని దేవతను పూజిస్తారు. తండాలో ఉన్న పశువులు, గొర్లు,మేకలు, కోళ్లు, పశుసంపద పెరగాలనీ, దూడలకు పాలు సరిపోను ఉండాలనీ, గడ్డి బాగా దొరకాలనీ, క్రూర మగాల బారిన పడకుండా ఉండాలనీ, అటవీ సంపద తరగకూడదని మొక్కులు తీర్చుకుంటారు.

సీత్లా పండుగను ఘనంగా జరుపుకోవాలి :

డాక్టర్ గుగులోత్ శంకర్‌నాయక్



లంబాడీలు సిత్ల పండుగ ను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు.ఈ పండుగ పకతి ను ఆరాధించే పండుగ,ఒక అప్పుడు లంబాడీలు నివాసం ఉండే ప్రాంతాలైన తండాలకు మాత్రమే పండుగ వేడుకలు పరిమితం అయ్యేది.కానీ ఈ రోజులల్లో పట్టణాల్లో ఉంటున్న బంజారాలు కూడా ఈ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓను కలిసి మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.8/2023ను వెంటనే అమలు చేసి బకాయి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వంట సరుకులు, కోడిగుడ్లు, వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్లు, స్టౌలు ప్రభుత్వమే అందించాలని, మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని తెలిపారు. ప్రతినెల 5న వంట కార్మికులకు బిల్లులు చెల్లించాలన్నారు. కేరళ ప్రభుత్వం రోజుకు రూ.600లు చెల్లించినట్లుగానే తెలంగాణ ప్రభుత్వం కూడా చెల్లించాలని తెలిపారు. పెరుగుతున్న వస్తువుల ధరలకు అనుగుణంగా కోడిగుడ్లు, గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల మెను చార్జీలు పెంచి చెల్లించాలని కోరుతూ పలు డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓను కలిసిన వారిలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు బాశెట్టి అనిత, ప్రధాన కార్యదర్శి జనగాని లక్ష్మీ, నాయకురాండ్లు బూర్ల దేవేంద్ర, పితిమి మమత, పొలాస రమ, దూర్గం రజిత, అరుణ, చైతన్య, బింగి లక్ష్మీ, కవిత, ఎండీ.పమిన్, తదితరులున్నారు.

12న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్





నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం నిర్వహిస్తున్న కళాశాలల బంద్‌కు సంబంధించిన గోడపత్రికలను వరంగల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి ఎండి.రోహిత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదేల్ల శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యార ప్రశాంత్, పిడిఎస్ యు నగర అధ్యక్షులు రాచకొండ రంజిత్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతు న్న ఇప్పటికీ ప్రభుత్వం వాటినియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందని అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదు, కోన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు ,అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు.

త్రాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గోల్లుమంటుంది. మన ఊరు-మనబస్తీ-మనబడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయి కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగ పడింది లేదు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందివ్వలేదు. లెక్చరర్స్ లేరు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ రూ.5,177 కోట్లు పెండింగులో ఉన్నాయి. వాటిని కనీసం విడుదల చేయడం లేదనీ అన్నారు. గురుకులాలు, కెజిబివిలు, ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన కెజిబివిలు భవనాలు లేక అరకోక సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయనీ వాటికి నిధులు లేవు, లెక్చరర్స్, టీచర్స్ లేరు. నాణ్యమైన భోజనం లేక ఫుడ్ పాయిజాన్స్ అవుతున్న ఘటనలు కో కొల్లలు గా ఉన్నాయని రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్,లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటి భర్తీ చేయడం లేదు, ఒక్క డిఎస్సీ ఇప్పటివరకు వేయలేదనీ అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో బంద్‌ను విజయవంతం చేసి ప్రభుత్వం కళ్ళు తెరిపించేలా చేయాలని విద్యార్థిలోకానికి వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

ఈ పోస్టర్ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి సాగర్, పిడిఎస్‌యు నగర ఉపాధ్యక్షులు అర్జున్, శశిధర్ పుర్గాన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

నర్సంపేట : విద్యా రంగం సమస్యలను పరిష్కారానికై లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చే యాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ కోరారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట బంద్ జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యార ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేటు విద్యా సంస్థలు ఫీజుల దందా సాగిస్తున్నాయన్నారు. అధిక ఫీజులను నియంత్రంచడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిన పాపానపోలేదన్నారు. ఫీజుల నియంత్రణకై మంత్రివర్గ ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకుండా కార్పోరేట్, ప్రయివేటు విద్యా సంస్థలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. విద్యా సంవత్సరం ఆరంభమై నెల రోజులు గడుస్తున్నా విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదన్నారు. పలు సబ్జక్టులకు చెందిన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. కొన్ని పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులు లేకుండా పోయారన్నారు. పాఠశాలల్లో త్రాగు నీరు, మధ్యాహ్న భోజన బిల్లుల పెండింగ్, మూత్రశాలలు వంటి మౌళిక సదుపాయాలు కొరవడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో విద్యార్థులు ఎలా చదువులను కొనసాగించగలుగుతారని ప్రశ్నించారు. కళాశాల్లోనూ అధ్యాపకుల కొరత ఉందన్నారు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ద్రాక్షగా మారిందన్నారు.

మరో వైపు నాలుగేండ్లగా ఫీజు రీయంబర్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రూ.5177 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచారన్నారు. గురుకులాలు, కేజీబీవీలలో ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన సొంత భవనాలు లేక అద్దె భవనాలలో విద్యార్థులు తీవ్రఇక్కట్లకు గురైతున్నారని తెలిపారు.హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందక కలుషిత ఆహారంతో విద్యార్థులు అస్వస్థత పాలౌతున్న ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు విద్యార్థులు పోరాటాలను చేపట్టాలన్నారు. ఈ క్రమంలో ఈ నెల 12న లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న విద్యా సంస్థల బంద్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, ఏఐఎస్‌బీ ఎండీ.రోహిత్, ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు మార్త నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, జిల్లా కమిటీ సభ్యులు కార్తిక్, ముఖేష్, ప్రేమ్, శ్రీనివాస్, కిరణ్, రాజుకమార్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష విద్యార్థి సంఘాల బంద్‌ను జయప్రదం చేయండి

ఈ నెల 12 విద్యా సంస్థలబంద్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి పార్థసారథి, పీడీఎస్‌యు నాయకులు నరేష్ కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.అధిక ఫీజుల దందాను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు ఈబంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పీడీఎస్‌యు జిల్లా నాయకులు ఆబర్ల విక్రమ్, ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, మహేష్, శ్యామ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమైంది

హనుమకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కే.సి.ఆర్ ను గద్దె దించే సమయం ఆసన్నమయిందికాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలిహన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ %ఉ% డివిజన్ ముఖ్య నాయకులు మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా టీం సభ్యులతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీనిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇస్తున్నారు.తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎం.ఎల్.ఆ గా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివద్ధి శూన్యం. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసింది, ఇప్పుడు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేస్తున్నారో ప్రజలకు చేరవేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలి.మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేసీఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలి.ఎన్నికలకు ఇంకా మాసాల సమయం ఉన్నందున కార్యకర్తలందరూ ఇప్పడి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది బూత్ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలు త్వరిత గతిన పూర్తి చేసి ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులూ కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పో రేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఎన్ఎస్‌యు ఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, దొంతి సుదర్శన్ రెడ్డి, పులి రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పని



ఎమ్మెల్యే కాకముందు నీ ఆస్తులు ఎంత..ఇప్పుడు ఎంత ?

ఉద్యమకారులను అణిచివేస్తే.. అంతు చూస్తాం

పరకాలలో ఉద్యమకారులకు టికెట్ ఇవ్వకపోతే ఓడిస్తాం

చల్లా ధర్మారెడ్డి వద్దు..నాగుర్ల వెంకన్న ముద్దు

ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉద్యమకారులను అనుచివేస్తూ కేవలం కమిషన్ల కోసమే పని చేస్తూన్నారని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు ఆరోపించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఉద్యమకారుల నాయకులు మహమ్మద్ బాబుమియా (చిరు) అధ్యక్షతన జరిగిన పరకాల నియోజకవర్గ ఉద్యమకారుల సమావేశంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు పాల్గొని మాట్లాడారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన స్వార్థం కోసం ఉద్యమకారులను అనుచివేస్తూ తన కుటుంబీకులు,బంధువుల బినామీ పేర్ల మీద కాంట్రాక్టు ఆస్తులు పెంచుకుంటున్నారు తప్ప తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను అనుచివేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి ఓటమితో గుణపాఠం చెప్తామని ఘాటుగా హెచ్చరించారు. పరకాల గడ్డ.. ఉద్యమకారుల అడ్డా ఉద్యమ నాయకుడు రాష్ట్ర రైతు రుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్నకు టికెట్ ఇస్తేనే గెలిపిస్తామని మళ్ళీ చల్లా ధర్మారెడ్డి కి బిఆర్ఎస్ టికెట్ ఇస్తే భారీ మెజార్టీ తో ఓడిస్తామని ఉద్యమకారులు శపథం చేసారు. ప్రభుత్వ భూములు,చెరువులను కబ్జాలు చేస్తూ తన ఆస్తులను పెంచుకోవడం తప్ప ఉద్యమకారులకు ఏ రోజు సహాయపడ్డ దాఖలాలు లేవని గజ్జి విష్ణు ఆరోపించారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి కమిషన్లపై ఉన్న ప్రేమ సర్కారు బడులలో చదివే విద్యార్థుల విద్య పైన లేదని, విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయులు ఎంఈఓ,డీఈఓ లతో ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించి ఎన్ని పాఠశాలలు,హాస్టల్లు పరిశీలించారొ చెప్పాలని ప్రశ్నించారు.ఈ రోజు నియోజకవర్గంలో ఎస్,ఎస్సి బిసి మైనార్టీలు విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యపర్యవేక్షణ లేక నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో ఉద్యమకారులకు టికెట్ కేటాయించే విధంగా పరకాలలో భారీ బహిరంగ సభ 30000 మందితో నిర్వహిస్తామని అందుకు ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జయశంకర్ విగ్రహానికి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కనిపింపు కలిగేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సందేల సునీల్,దామెర మండల అధ్యక్షులు అంకటి రవి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు,సంగెం అధ్యక్షులు కొడగాని శంకర్రావు, గీసుగొండ మండల అధ్యక్షులు కొంగ సురేందర్, వడ్డేపల్లి నరసయ్య హుస్సేన్, మాజీ ఎంపీటీసీ బిట్ల శ్రీరాంమూర్తి, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాజు, పెంచికలపేట మాజీ సర్పంచ్ చిట్టి రవి,సాంబ రెడ్డి,సముద్రాల బిక్షపతి,పరమేశ్వర్ కన్నే రమణ పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సీఐటీయు జిల్లా నాయకులు బొల్లం అశోక్



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయు జిల్లా నాయకులు బొల్లం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ యాకుబ్ మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మెకు సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హాజరై, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణలో గ్రామపంచాయతీ కార్మికులు అగమ్యగోచరంగా మారిందని, ఆవేదన వ్యక్తం చేశారు. జీపీకార్మికుల చేత రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించడం తగదన్నారు. గ్రామ పంచాయతీ కార్మిక లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దురదష్టకరమన్నారు. ఇప్పటికైనా జీపీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జోక్యం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలను మంత్రి వెంటనే ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి, సమస్యలను పరిష్కరించే దిశగా కషి చేయాలన్నారు. జీపీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వంవెంటనే స్పందించి, సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జమ్ముల శ్రీను, తిమ్మిడి రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రాపోలు వీరయ్య, తడకమల్ల ఐలయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ కసరబోయిన కుమారస్వామి, కార్మికసంఘాల నాయకులు రామస్వామి, శ్రీకాంత్, భాష, ఎల్లమ్మ, యాకమ్మ, పద్మ, ఉప్పలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కోట గుళ్ళకు వైర్‌లెస్ మైక్‌సెట్ బహూకరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు నగరంపల్లి గ్రామానికి చెందిన మాదాడి శ్రీకాంత్ రెడ్డి, సహస్ర దంపతులు సోమవారం ఆలయానికి రూ. 10 వేలతో వైర్ లెస్ మైక్ సెట్ మౌతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి చేయూతనిచి,న శ్రీకాంత్‌రెడ్డి సహస్ర దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ఎమ్మెల్యే ని కలిసిన రెడ్డి సంఘం నాయకులు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



భూపాలపల్లి జయశంకర్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిని క్యాంప్ ఆఫీసులో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో జయశంకర్ జిల్లా భూపాలపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు చందుపట్ల తిరుపతిరెడ్డి, భూపాలపల్లి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మారెడ్డి, మామిడాల రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి. గోలి దామోదర్ రెడ్డి. గూడూరు నరేందర్ రెడ్డి, పాడి మహేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కోరల్ల నారాయణరెడ్డి, జైపాల్ రెడ్డి, లంబు జనార్దన్ రెడ్డి తదితరులున్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గుంతల రోడ్డు వల్లే ప్రమాదం !

పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ-చిట్యాల

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చల్లగరిగే గ్రామ శివారులో సోమవారం జరిగింది. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పినగాని ఆనందం సొంత పని నిమిత్తం చల్లగరిగ గ్రామం నుండి రేగొండకు వెళ్తున్నాడు. ఈక్రమంలో అటువైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనానికి ఎదురు ఎదురుగా ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని వరంగల్ కు తరలించారు. చల్లగరిగే బాధితుడుః కాలు చేయి విరిగి తీవ్ర గాయాలయ్యాయి. అయితే రోడ్డు అద్వానంగా గుంతలమయంగా ఉండడమే ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూడు నెలల నుండి ఇసుక లారీలు ఇష్టారాజ్యంగా అధికలోడుతో వెళ్తునానయి. మండలంలోని కాల్వపల్లి నుండి హనుమకొండ హైదరాబాదుకు ఇసుక తరలిస్తున్న క్రమంలో రోడ్డు పూర్తిగా చెడిపోయింది. మండల వ్యాప్తంగా ప్రధాన రోడ్లు ఇసుక లారీల వల్లే అధ్వానంగా తయారైన పరిస్థితి. కాగా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చిట్యాల మండల కేంద్రం నుండి రేగొండ వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే ఇసుక లారీలను అడ్డుకుంటానని హెచ్చరిస్తున్నారు.



అర్హులైన ఆధివాసీలకు హక్కుపత్రాలు ఇవ్వాలి

ఏఎన్ఎస్ ఆధ్వర్యంలోతహసీల్దార్ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీల సాగులో ఉన్న భూములన్నిటికీ హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇచ్చి మొక్కుబడిగా పట్టాలు ఇచ్చి ఆదివాసీలకు అన్యాయం చేశారని , పోడు సాగు దారులందరికి పట్టాలు ఇవ్వాలని ఆదివాసీ నవనిర్మాణ సేన డిమాండ్ చేసింది. సోమవారం ఆదివాసీలు పెద్ద సంఖ్యలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కోమరంభీం విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, ఫారెస్ట్ సెక్షన్ అధికారి దేవయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులుఓ నర్సింహామూర్తి మాట్లాడుతూ.. వాజేడు, వెంకటాపురం మండలాల్లో సుమారు 4,000 మంది పోడు హక్కు పత్రాలకోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. కేవలం 15 మందికి హక్కు పత్రాలు ఇచ్చారని అన్నారు. పోడు పట్టాల మంజూ రులో ములుగు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగినటు తెలిపారు. సాగులో వున్న పోడు భూముల విషయంలో పెసా చట్టాన్ని ఎందుకు తుంగలో తొక్కారో సమాధానం చెప్పాలన్నారు. పోడు భూముల సాగులో వున్న గిరిజనులను తొల గించే అధికారం అటవీ హక్కుల చట్టం ప్రకారం ఫారెస్ట్ అధికారులకు లేదన్నారు. అటవీ హక్కుల చట్టం తెలుసుకొని ఫారెస్ట్ అధికారులు వ్యవహరించాలని, అన్నారు. గిరిజనుల పై దాడి చేయడం సరికాదు అన్నారు. గ్రామసభలు పెట్టి ఉంటే నేడు రెండు మండలాల ఆదివాసీలకు అన్యాయం జరిగి ఉండేది కాదన్నారు. పెసా గ్రామసభలు పెట్టకుండా మోస పూరితమైన సభలు పెట్టి హక్కు పత్రాలు రాకుండా ఆనాడు అడ్డుకున్నారని మండిపడ్డారు. దశాబ్దాలుగా సాగులో ఉండి సర్వే చేయని భూములు అనేకం ఉన్నాయని, వాటిని కూడా తక్షణమే సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు భార్గవ్, మహేష్, కిరణ్, అట్టం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



అడ్మిషన్స్ ప్రారంభించాలి

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్

నవతెలంగాణ - ములుగు

ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్ మంజూరు చేసి అడ్మషన్స్ ప్రారంభించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు ఆరు సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో ఎస్టి, బీసీ ఎస్ఎంహెచ్ , బీసీ గురుకురాలు మంజూరు చేసి విద్యనందిస్తున్న ప్రభుత్వం ఎస్సీ విద్యార్థులకు మాత్రం ఎస్ఎంఎస్ హాస్టల్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఎస్ఎంహెచ్ హాస్టల్ మంజూరు చేయాలని ప్రతిపాదన ఉన్నా, అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దీంతో అనేకమంది పేద మధ్య తరగతి విద్యార్థులు ఇంటర్ డిగ్రీ చదవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరానికి అయినా ఎస్ఎంహెచ్ హాస్టల్ మంజూరు చేసి అద్దె భవనంలోనైనా కొనసాగించాలన్నారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, రాకేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ను తరిమి కొట్టుడే ?

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేని ఇక బీజేపీ, బీఆర్ఎస్‌లను తరిమి కొట్టుడేని శ్రీపాద ట్రస్టు చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక యూత్ కాంగ్రెస్ నాయకులేన్నారు.అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజలను మభ్యపెడుతున్న బీజేపీ,బీఆర్ఎస్ గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీలని అన్నారు. ఇటు రాష్ట్రంలో అటు కేంద్రములో రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గిరిజన ఉపాధిపై అధికారులు దృష్టి పెట్టాలి

ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



గిరిజన ఉపాధి కల్పనపై సెక్టార్ అధికారులు దృష్టి పెట్టాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అధికారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ఏజెన్సీ మండలాల్లో ఐటీడీఏ పరిధి అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతిపై సెక్టార్ అధికారులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ సంస్థలకు ఆహార సరఫరా ఎంత మేర దిగుమతి అయ్యిందని జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డిని ప్రశ్నించగా సంబంధిత గోడౌన్‌లలో స్టాక్ వచ్చిందని, సంబంధిత కమిటీ సభ్యులతో స్టాక్‌ను ధృవీకరించిన తర్వాత సంస్థలకు సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని పీఓ ఆదేశించారు. గిరిజన సంక్షేమ సంస్థల్లోని విద్యార్థులకు మెటీరియల్ సరఫరా స్థితిపై డిప్యూటీ డైరెక్టర్ టిడబ్ల్యూతో పోచంను ఆరా తీయగా, అన్ని మెటీరియల్‌లను సక్రమంగా సరిచూసుకుని సరఫరా చేస్తామని పోచం వెల్లడించారు. గతంలో కొన్ని ఎంఎస్ఎంఈ, ఈఎస్ఎస్ యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని, బ్యాంకర్లతో జాప్యం కారణంగా అర్హులైన లబ్దిదారులను గ్రౌండింగ్ చేయలేదని, గ్రౌండింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయడానికి సంబంధిత బ్యాంకర్లు, ఎంపీడీఓలతో మాట్లాడి పూర్తి చేయాలని ఏపీఓ వసంతరావును పీఓ ఆదేశించారు. కొత్తగా ఎంఎస్ఎంఈ పథకాలు, ఇతర వివరణాత్మకంగా ప్రాజెక్టుల నివేదికలు, సమర్పించబడ్డాయని, జాయింట్ ఖాతాలు తెరాలని, గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. గురుకులం విద్యాసంస్థల్లోని విద్యార్థుల ఖాళీలను క్రోడీకరించి వెంటనే ఖాళీల భర్తీకి ప్రక్రియ చేపట్టాలని రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మిని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లందరికీ వారి బాధ్యతలు, వ్యక్తుల జాబ్ చార్ట్‌పై జిల్లా వారీగా ఒక రోజు శిక్షణా సెషన్‌ను నిర్వహించి కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన మార్గదర్శకాలను తెలపాలని డీడీ, ఆర్‌సీఓలను ఆదేశించారు. బాలికల విద్యాసంస్థల్లో కరాటే తరగతులు నిర్వహించాలని, గిరిజన సంక్షేమ సంస్థల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుశాతం, గతేడాది ఉపాధ్యాయుల పనితీరు, పనితీరు తక్కువగా ఉన్న ఉపాధ్యా యులను గుర్తించాలని ఏసీఎంఓను కోరారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లో ప్రతి అధికారి రెండు విద్యాసంస్థలను తనిఖీ చేసి పురోగతి, సమస్యలు, లోపాలను గుర్తించాలని, జీసీసీ సరఫరాలపై తనకు రిపోర్ట్ చేయాలని పీఓ ఆదేశించారు. అర్హులైన స్యామ్, మ్యామ్, ల్యాక్టేటింగ్ కిట్‌ల పంపిణీ స్థితిపై సీడీపీఓ హేమలతను ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రాలపై దృష్టి పెట్టాలని, పెండింగ్‌లో ఉంటే వెంటనే అన్ని కిట్‌లను పంపిణీ చేయాలని ఆదేశించారు. గురుకులం ఇన్‌స్టిట్యూషన్‌లలో అత్యవసర మరమ్మతులు ఉంటే గుర్తించాలని, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులతో ఆర్‌సీఓ, ఇతర అధికారులు సమన్వయం చేసుకోవాలని, వర్షాకాలం ప్రారంభమై విద్యార్థులకు కష్టంగా ఉన్నందున పైకప్పు లీకేజీ సంస్థలన్నీ వెంటనే మరమ్మతులకు చేయించాలని ఈఈని ఆదేశించారు. కొన్ని చోట్ల అటవీశాఖ అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారి భూములను సాగు చేసుకోకుండా ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని, అలా అడ్డుకోవద్దన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పెట్రోల్ బంక్‌లు అవసరం ఉన్న ప్రదేశాలను గుర్తించి బంకులు పెట్టేందుకు కావాల్సిన స్థలాలు, ప్రతిపాదనలు తనకు ఇవ్వాలని పీఓ వెల్లడించారు. జీసీసీ అధికారులు అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీకి సంబంధిత డీపీఓలు, పోలీసు అధికారులు, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీఓ జనరల్ వసంతరావు, ఈఈ హేమలత, డీడీ పోచం, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, డీసీఓ వెంకటేశ్వరరాజు, ఏసీఎంఓ రవీందర్, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, జేడీఎం కొండల్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ రాహుల్ పాల్గొన్నారు.

మేడిగడ్డ ప్రాజెక్టుకు జలకళ

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లిమహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. సోమవారం మేడిగడ్డ లక్ష్మీ ప్రాజెక్టులో 100 మీటర్లకు గాను 98.80 మీటర్ల ఎత్తులో నీటి నిల్వ ఉంది. 16.17 టిఎంసిల నీటి నిల్వకు గాను 11.962 టిఎంసిలు నీటి నిల్వ ఉంది. మేడిగడ్డ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం రోజుకు పెరుగుతూ ఉంది. ప్రాణహిత నది ద్వారా నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం 24,800 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. కన్నె పెళ్లి పంపు హౌస్ లో ఏడు బాహుబలి మోటార్ల ద్వారా 14,826 క్యూసెక్కుల నీటిని అన్నారం లోని సరస్వతి బ్యారేజీ కి నీటిని ఎత్తిపోస్తున్నారు. మే నెలలో 4 గేట్లు ఎత్తివేసి 10,150 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఆ తర్వాత గేట్లను మూసివేయగా ఇప్పటివరకు తెరవలేదు. లక్ష్మీ పంపు హౌస్ ద్వారా నీటి ఎత్తిపోతల నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది.



చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రమాదం నుండి జెడ్పిటిసి గొర్రె సాగర్ కాపాడారు. మండలంలోని తిర్మలపూర్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ బి రాజు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ట్రాక్టర్ డీకొట్టింది. శనివారం రాత్రి గాయాలతో పడి ఉన్న రాజును అటుగా వెళుతున్న జెడ్పిటిసి సాగర్ గమనించి క్షతగాత్రున్ని స్వయంగా చిట్యాల సివిల్ దవాఖానకు తన వాహనంలో తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.



సీసీ కెమెరాల ఏర్పాటుకు మేము సైతం

నవతెలంగాణ - కాటారం

పోలీస్ శాఖ వారి ఆధ్వర్యములో గారేపల్లి లో సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు కిరాణా వర్తక సంఘం - కాటారం వారి ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్,ఎస్సై 2 తమాషా రెడ్డికి సోమవారం రూ.30,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్, గంగిరెడ్డి లచ్చిరేడ్డి,రత్న రవి, బోగే సురేష్, ఉప్పుల గోవర్ధన్, బీరెల్లి రమేష్ పాల్గొన్నారు.

కొత్త రక్షితకు ఆదివాసీ నాయకపోడ్ సన్మానం

నవతెలంగాణ- ములుగు



గత పది రోజుల క్రితం ఐఐటి పరీక్ష ఫలితాలు విడుదల చేయగా జిల్లా కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన ఆదివాసి నాయకపోడ్ కొత్త రక్షిత కు ఐఐటి ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీ లో సీటు వచ్చింది. ఆదివాసి నాయకుడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ సోమవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి నాయకత్వం కులానికి చెందిన కొత్త రమేష్ -నిర్మల దంపతులకు జన్మించిన ద్వితీయ పుత్రికకు కొత్త రక్షితకు ఉత్తరప్రదేశ్ ఐఐటీలను సీటు రావడం సంతోషకరమని అన్నారు. నేడు ఆదివాసీ నాయకపోడు ముద్దుబిడ్డకు ఆలిండియా లెవల్‌లో ఉన్నత విద్య సంస్థల్లో ఇలాంటి ర్యాంకులు రావడం సంతోషకరం అని అన్నారు. ఐఐటీ-2023లో 458 ర్యాంకు సాధించిన కొత్త రక్షితకు ధన్యవాదాలు తెలిపారు. రక్షిత ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు. ఆదివాసి నాయక పోడు తెగకు రాష్ట్ర ప్రభుత్వం విద్యలోనూ ఉపాధి అవకాశాల్లోనూ సముచితమైన స్థానం కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త లక్ష్మయ్య, కుల పెద్దమనిషి కొత్త సదయ్య, అరిగెల సమ్మయ్య, పరిగిలా రవి, ఆకుల మొగిలి, చిర్ర మహేష్, ఆచ్చ రాజు, చిర్ర మహేందర్, మండపు రమేష్, మండప నరేష్, ముట్టపల్లి చంద్ర, అరిగేల రమేష్ తదితరులు 100 మందికి పైగా ఆదివాసి నాయకపోడ్ కులస్తులు పాల్గొన్నారు.

బాలసదనం పునర్ ప్రారంభం

జిల్లా సంక్షేమ అధికారి ఈపీ హేమలత

నవతెలంగాణ- ములుగు

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బాల సదనం పునః ప్రారంభించబోతున్నందున జిల్లాలో ని అనాథ బాలికలు, పాక్షిక అనాథ బాలికలు, మధ్యలోనే చదువు మానేసిన బాలికలు ప్రవేశాల కొరకు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమాధికారి ఈపి ప్రేమలత సోమవారం కోరారు. ఈ బాల సదనం నందు చేరిన బాలికలకు విద్య తో కూడిన బోజన, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. బాల సదనం లో చేరుటకు 6 సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఇందులో ప్రవేశాల ప్రక్రియ కి సంబంధించి న సమాచారం కొరకు 9704506610,8500604902 నెంబర్లకి ఫోన్ చేసి పూర్తి వివరాలు పొందవచ్చని ఆమె సూచించారు.

మెడికల్ సీట్లకు దరఖాస్తు చేసుకోండి : సింగరేణి డైరెక్టర్ బలరాం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రామగుండం సింగరేణి మెడికల్ కాలేజీలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సింగరేణిడైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సనల్ ఎన్. బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజ్(సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో సింగరేణికి ప్రత్యేకించిన 5 శాతం రిజర్వేషన్ కోటా క్రింద 7 సీట్లు పొందడం కోసం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈనెల 14వ తేదీలోగా ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించాలని డైరెక్టర్ బలరామ్ తెలిపారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీకి సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అని పేరు పెట్టడంతోపాటు ఆ కళాశాలలో 5 శాతం సీట్లను సింగరేణి పిల్లలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 75ను ఈనెల 4వ తేదీన విడుదల చేసిందని అన్నారు. ఈ సదవకాశాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే పొందవచ్చని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రకటించినట్లు తెలి యజేశారు. ఐదు శాతం రిజర్వేషన్ కింద సింగరేణి కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు లబిస్తాయని, ఈ సీట్లను జాతీయస్థాయి నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వారిలో అత్యుత్తమ ర్యాంకుతోపాటు ఎస్‌సి., ఎస్టి, బిసి రిజర్వేషన్ వర్తింపజేస్తూ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ సీట్ల కోసం దరఖాస్తు చేయదలచుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి తల్లి లేదా తండ్రి పని చేస్తున్న గని లేదా విభాగం అధిపతుల నుంచి నిర్దేశిత నమూనాలో ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని సమర్పించాలన్నారు. సోమవారం దీనిపై సింగరేణి హెచ్‌ఆర్డీ శాఖ వారు ఒక సర్క్యులర్ విడుదల చేశారని తెలిపారు. వైద్య విద్య చేపట్టాలనుకొనే సింగరేణి పిల్లలకు ఇది గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం....

ప్రజాప్రతినిధులు, అధికారులు హజరైయ్యేనా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను మండల పరిషత్ సభ్యులు,త్సానిక సర్పంచ్ లు మండల ప్రజా పరిషత్ సభ దృష్టికి తీసుకెళ్లడానికి మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు అధ్యక్షతన మండల ఎంపీడీఓ నరసింహమూర్తి ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం నేడు మంగళవారం జరనున్నటు ఎంపీడీఓ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే సమావేశంలో ప్రతి సారి ప్రజాప్రతినిధులు,కొన్ని శాఖల అధికారులు గైహాజరవడం పరిపాటిగా మారింది.ఈ విషయంపై ఎంపిపి పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేయడమే కాక భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతోపాటు ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోయిన అధికారుల్లో మార్పు రాకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రజల ఓట్లతో గెలిసిన కొందరు ప్రజాప్రతినిధులు వారి పదవీకాలం దగ్గరపడుతున్న నేపథ్యంలో కనీసం రెండు, మూడు సర్వసభ్య సమావేశాలకు నేటి వరకు సైతం హాజరు కానీ వారు ఉన్నారంటే అచ్చర్య పడనవసరం లేదు. కనీసం ఈ సమావేశానికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో సంపూర్ణంగా హాజరై ప్రజా సమస్యల పరిస్కారనికి కృషి చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ - ములుగు



చిన్నతనం నుంచే పాఠశాలలో చదివే విద్యార్థులు గ్రంథాలయాల్ని వాటి యొక్క సేవలను వినియోగించుకుని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన పాఠశాలలో ఐదు రోజులపాటు జరిగే పుస్తక పఠన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ద్యార్థులు రోజువారీగా చదివే పుస్తకాలు కాకుండా గ్రంథాలయంలో ఉన్న అనేక రకాల పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నేటి సమాజంలో యువత ఇంటర్నెట్,సెల్ ఫోన్ల మాయలో పడి పుస్తకాలను నిర్లక్ష్యంగా చేస్తున్నారని అన్నారు. పుస్తకాలను చదవడం వల్ల మానసిక రుగ్మతలు తొలగిపోతాయన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకొనస్తూ పాఠకులకు, విద్యార్థులకు ఉద్యోగాలకు ప్రిపరేషన్ అయ్యే అభ్యర్థులకు కూడా గ్రంథాలయాల వసతులు కల్పిస్తున్నామని అన్నారు. వాటి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలలో విజయవంతంగా ఐదు రోజులపాటు ఈ కార్యక్రమంనిర్వహిస్తామని అన్నారు. 148 ప్రాథమిక పాఠశాలలో 253 పుస్తకాలు, 33 ఉన్నత పాఠశాలలో 120 పుస్తకాలు,15 ప్రాథమికోన్నత పాఠశాలలో 72 పుస్తకాలను అందుబాటులో ఉంచామని అన్నారు. గతంలో అర్ఎంఎస్ఎ నుండి అన్ని ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం 10 వేల రూపాయల విలువ చేసే పుస్తకాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు కలిసి పోరిక గోవింద్ నాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ సుదర్శన్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజనా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రమీల,సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి

రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

వెనకబడిన ప్రాంతమైన ములుగు జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద అభివృద్ధి కార్యక్రమాలకు నిధులివ్వాలని సింగరేణి సీఎండీ శ్రీధర్ నీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి కోరారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో శ్రీధర్ ని కలిసి సోమవారం లేఖ అందించారు. అనంతరం సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో చాలా వరకు ఏజెన్సీ ప్రాంతాలున్నాయని అక్కడి ప్రజలకు రోడ్డు రవాణా సదుపాయాలు మరింత మెరుగుపరిచేందుకు సహకారం అందించాలని కోరారు. గిరిజనుల సంక్షేమానికి, మహిళా సాధికారతకు సింగరేణి సహకారం అందజేయాలని కోరారు. గిరిజన ప్రజల జీవన విధానాన్ని మెరుగు పరిచేందుకు, విద్యా, వైద్య సదుపాయాలు మరింత పెంపొందించేందుకు తద్వారా వారికి సామాజిక ఆర్థిక బలోపేతానికి సహకరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి కూడా సహకారం అందిస్తే వారి సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించేందుకు వీలవుతుందన్నారు. దీనిపై సింగరేణి సీఎండీ శ్రీధర్ సానుకూలంగా స్పందించారన్నారు.

ఎంఎస్‌పీ మండల కన్వీనర్ గా ఎస్‌కె వస్తాజ్

నవతెలంగాణ - కాటారం

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాటారం మండలం కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఎంఎస్‌పి ఇన్‌చార్జి మంతెన సామిల్ మాదిగ, జిల్లా ఎంఎస్పి ఇన్చార్జి అంబాల చంద్రమౌళి పాల్గొని మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా ఎస్కే వస్తాజ్, కో కన్వీనర్ గా కనకం సారయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్కే వస్తాజ్ మాట్లాడుతూ న ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎంఎస్పి బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి చంద్రగిరి అశోక్, మల్హర్ మండల ఇన్‌చార్జి కే సారపు నరేష్, మహాదేవపూర్ ఇన్‌చార్జి దుర్గయ్య, పలిమల ఇన్‌చార్జి జిల్లాల నాగరాజ్, మహా ముత్తారం మండల ఇన్‌చార్జి మారుపాక లచ్చయ్య పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన చిర్ల శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చులపాలైంది. ఆమే సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.28వేల విలువైన సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడ్డురి కుమారస్వామి,వార్డు సభ్యులు కోడిషాల మల్లయ్య,ముంత కుమార్, బీఆర్ఎస్ నాయకులు గట్టయ్య,రవి,కుంభం బాపురెడ్డి, రవిందర్ పాల్గొన్నారు.

గిరిజన మహిళ కళాశాలలో అడ్మిషన్లు

నవతెలంగాణ-ఏటురునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని పీఎంఆర్‌సీలో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు నేరుగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివకల్యాణి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 2022-23 పూర్తి చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థులు టీజీయూజీసెట్ ఉన్న విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నిజ ధృవపత్రాలు(ఒరిజినల్) సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, టీసీ, స్టడీ, బోనోఫైడ్, ఇంటర్ మెమో, ఆదార్‌కార్డు, 5 పాస్‌ఫోటోలు, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్‌కార్డు వీటితోపాటు రెండు సెట్ల జిరాక్స్‌లను తీసుకు రావాలన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.20తో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 8978905817, 9550476026, 863919245 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలో సోమవారం పోస్టర్ తయారీ పోటీలు, ఇంటర్నెట- గ్యాడ్జెట్ ల సురక్షిత వినియోగం, పర్యావరణ రక్షణ' అనే అంశాలపై మండలస్థాయి పోటీలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో బొమ్మపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వైశాలి, మహాదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికల) విద్యార్థిని అంజలి జిల్లాలో జరగబోవు పోటీలకు ఎంపికయ్యారు. పోటీల నిర్వహణ మండల నోడల్ అధికారి శంకరయ్య పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

క్రీడా పాఠశాలలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలోని క్రీడాపాఠశాలలలో ప్రవేశానికి మండల స్థాయిఎంపిక పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నేడు ఉదయం 10 గంటలకు జరుగుతాయని మండల విద్యాధికారి ఏ దేవానాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలకు నాలుగో తరగతి చదువుతున్న 8-9 సంవత్సరాల విద్యార్థులు,ఐదో తరగతి చదువుతున్న 9-10 సంవత్సరాల వారు అర్హులని తెలిపారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి తీసుకున్న స్టడీ , వయసు సర్టిఫికెట్ ఎమ్మార్వో /గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ వారు ఇచ్చిన వయసు సర్టిఫికెట్, ఆధార్ కార్డు , కులం సర్టిఫికెట్, 3,4 తరగతుల మార్కుల జాబితా (అన్ని ఒరిజినల్స్ మరియు జిరాక్స్) రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్‌ను సంపాదించాలని సూచించారు.

వీవో సిఎ శ్రీలతను సస్పెండ్ చేయాలి

కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని మచ్చుపహాడ్ సీఏ శ్రీలత అవినీతికి పాల్పడుతోందని, ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామ యువ జనసంఘం సభ్యులు సోమవారం జనగామ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీనిధి లోన్లు, బ్యాంకు లోన్లు వస్తాయని చెప్పి మహిళల వద్ద డబ్బులు వసూలు చేస్తోందని, చెల్లించిన రుణాలను బ్యాంకులో జమ చేయకుండా సొంతానికి వాడుకుంటోందని ఆరోపించారు. మహిళలను మండల ఉన్నత అధికారి నుంచి గ్రామ అధికారి వరకు మహిళలను బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆమెపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గుండేటి రాంచందర్, , రమేష్, లింగాల ప్రశాంత్ రంజిత్ కుమార్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కల లక్ష్యం 65 వేలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలో ఈ సంవత్సరము హరితహారం కింద65 వేల మొక్కలు , ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 18 వేల చొప్పున నాటాలని లక్ష్యంగా ఉందని ఈజీఎస్ ఏపీవో ఏ.మంజుల పేర్కొన్నారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలలో ప్రతి పంచాయతీకి మొక్కలు పెంచుటకు గాను ప్రత్యేకంగా నర్సరీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నర్సరీలలో పెంచిన మొక్కలను ప్రభుత్వ స్థలాలలోను రోడ్ల వెంట, ఇతర పబ్లిక్ ప్రాంతాలలో పెంచిన ఇట్టి మొక్కలను నాటుతామన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకొనుటకు గ్రామపంచాయతీ తో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు. రోడ్ల వెంట మొక్కలు నాటే టప్పుడు రోడ్డుకు ఇరువైపులా కందకములోనూ, బయట నాటుటకు గాను స్థానికంగా భూములు ఉన్న రైతులు సహకరించాలన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే తప్ప వనసంపదను పెంచుకోలేమని వారు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఎమ్మెల్యే శంకర్ నాయక్ అంటే గిట్టని వాళ్ల పని కట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తె ఊరుకోమని,. వారి ఆటలు సాగవు, కేసీఆర్ సంక్షేమ పథకాల సారథ్యంలో మానుకోట జిల్లా కేంద్రాన్ని గతంలో ఉన్న పాలకుల కంటే ధీటుగా అభివృద్ధి చేసి మహబూబాబాద్ గూడూర్ , కేసముద్రం, నెల్లికుదురు ఇనుగుర్తి మండల గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ నిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ వారి కష్టసుఖాలను తీర్చి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న మానుకోట ముద్దుబిడ్డ మన ఎమ్మెల్యే శంకరన్న మూడోసారి ముచ్చటగా మహబుబాద్ నియోజకవర్గ ప్రజల ఆదరణతో అత్యధిక మెజారిటీతో గెలుపొంది మానుకోట మంత్రివర్యులుగా తప్పకుండా కావడానికి ఈ మానుకోట ప్రజలు కోరుకుంటున్నారు. మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే ని కలిసి అభినందన పూర్వకముగా కలిసిన ఇనుగుర్తి మండల వాసులు సర్పంచ్ దార్ల రామ్మూర్తి, జాటోత్ హరిచంద్ర, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, పప్పుల వెంకన్న, మల్లపాక రమేష్ కూటికంటి మధు, గోపందాస్ కష్ణ, పప్పుల శ్రీశైలం, పప్పుల కుమార్, పప్పుల యాకన్న - వసంత, బేతమల్ల సురేష్, పచ్చల కళ్యాణ్, వేముల శ్రీను, తమ్మడపల్లి సురేష్, ఇనుగుర్తి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ దార్ల భాస్కర్, ఇనుగుర్తి సోషల్ మీడియా వారియర్ పసునూరి శ్రీకాంత్ తదితరులు హెచ్చరించారు.

పెండింగ్ బిల్లులు.. విద్యార్థుల పస్తులు



నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడా భోజనం లేక ఖాళీ గిన్నెలతో పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం నిరసన తెలిపారు. అదే విధంగా చాలీచాలని భోజనంతో సగం పస్తులు ఉండి పాఠాలు వింటున్నామని విద్యార్థులు వాపోయారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి తమ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని విన్నవించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టలేని దీన స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యార్థులకు పౌష్ఠికాహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం తప్పదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గోడిశాల మనోజ్, రాజు, మధు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబాలకు గొడుగుల పంపిణీ

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం: సర్పంచ్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

సమాజంలో వివిధ రకాల అవసరార్థులకు వాసవి క్లబ్‌ల ద్వారా నిస్వార్థ సేవలు అందించడం అభినందనీయమని వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. వాసవి క్లబ్ తొర్రూరు సభ్యుడు మాశెట్టి యుగేందర్ జన్మదిన సందర్భంగా సోమవారం వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో 50 నిరుపేద దళిత కుటుంబాలకు గొడుగులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. వాసవి క్లబ్ తొర్రూరు అధ్యక్షుడు వజినపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా ఇన్‌ఛార్జ ప్రొద్దుటూరి గౌరీశంకర్, ఐపిసి గోపారపు రామాఉపేందర్‌తో కలిసి గొడుగులను అందజేశారు. స్వచ్ఛంద సేవలు అందించి నిరుపేదలకు అండగా నిలిచేందుకు వాసవి క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని చెప్పారు. ఇలాంటి సంస్థలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సూచించారు. అన్నదాన కార్యక్రమాలు, గోశాలను దత్తత తీసుకొని మూగజీవులకు సేవ చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చేయూతనందించడం వంటి సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయంగా ఉన్నాయని కొనియాడారు. క్లబ్ లోని సభ్యులంతా వారికి సంబంధించిన జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవ సందర్భాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అలవాటుగా మార్చుకుని జిల్లా పరిధిలోనే అత్యధిక సేవా కార్యక్రమాలు అందిస్తున్న వాసవి క్లబ్ తొర్రూరు ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శనీయంగా నిలుస్తోందని గౌరీ శంకర్ తెలిపారు. కేవలం ఆర్యవైశ్య కులస్తులకే కాకుండా సమాజంలోని నిరుపేదలకు సేవ అందించేందుకు క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి చిదిరాల నవీన్, కోశాధికారి చీదర మహేష్, ఉపాధ్యక్షుడు బిజ్జాల అనిల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ప్రతినిధులు ఇమ్మడి రాంబాబు, చిదిరాల చంద్రయ్య, స్థానికులు గుండాల రామచంద్రయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడే సీత్లా పండుగను జరుపుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

జులై 11న అనగా (మంగళవారం) గిరిజన లంబాడీలు ఒకే రోజున సీత్లా పండుగను జరుపుకొని, జాతి ఐక్యతను చాటుదామని సేవాలాల్‌సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవినాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల కట్టు, బొట్టు, వేషధారణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయని, ప్రకతిని పూజించడం, ప్రేమి ంచడం గిరిజనుల ప్రత్యేకత అని, అలాగే పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తు ందన్నారు. ప్రతి సంవత్సరం పెద్ద పుసల కార్తె మొదటి లేదా రెండో మంగ ళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లా పండుగను జరుపుకోవడం ఆన వాయితీగా వస్తుందన్నారు. ఈపండుగను రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరు పుకోవాలని గత 5 సంవత్సరాలుగా సేవాలాల్ సేన, గిరిజన మతపెద్దలు, విద్యా వంతులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారని, అయితే గిరిజనులకు తాము జరుపుకునే పండగల్లో మొదటి పండుగా సీత్లా పండుగ కావడం విశేషమని పేర్కొన్నారు. ఈపండుగను గిరిజనులు నేడు ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్‌నాయక్, సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోత్ నరేష్, ప్రచార మండల కార్యదర్శి చిరంజీవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నీలా దిగజారుడు అలవాట్లు నాతో కాదు రాజయ్య

శిశుపాలుని వధకు సమయం దగ్గర పడింది
నేనంటే భయం.. తన బిడ్డకు భయపడితే ఎలా...?
ఎమ్మెల్యే టిక్కెట్లు కేసీఆర్ నిర్ణయమే...
ఆస్తులున్నట్టు నిరూపిస్తే దళితులకు రాసిస్తా
రాజయ్య వ్యాఖ్యలకు కడియం కౌంటర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నాలాగా చేయగలవా అంటున్నావ్... నీచేతలు, నీచేష్టలు, నీ అవినీతి, ఇంకా అనేక కార్యక్రమాలు నీలాగా దిగజారుడు పనులు తనతో కాదని, నీకు దండం రాజయ్య నువ్వు చేసే పనులు నాకు అలవాటు లేదని, అధిష్టానం, ముఖ్యమంత్రి కేసీఆర్ అంతా గమనిస్తున్నారని...శిశుపాల వధకు సమయం దగ్గర పడిందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఘాటుగా వ్యాఖ్యానించారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాతల్లిని నా బిడ్డను తిడుతున్నావ్.. నీకు ఉన్నారు .. నా కుటుంబం ఏంటో నాకు తెలిసిననే ధైర్యంగా ఉన్నానని.. ఒకవేళ నీ కుటుంబం గురించి నా దగ్గర ఉన్న సమాచారం మేరకు మాట్లాడితే మొత్తం ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని అన్నారు.ఒక అర్హత కల్గిన వైద్యుడిగా, 15 ఏళ్ల ఎమ్మెల్యే అనుభవం కల్గి, సభ్యత మరచి తన తల్లి, బిడ్డ, నా కులం గురించి మాట్లాడుతున్న రాజయ్య, సుప్రీంకోర్టు తీర్పులో తండ్రి కులము పిల్లలకు వస్తుందని, కనీస లోకపరిజ్ఞానం లేకుండా, ఓ ప్రజావైద్యుడిగా ఉండి, తల్లి అనేది సత్యం, తండ్రనేది అపోహని సమాజ పుట్టుకను, సమాజంలోని ప్రతీ తల్లిని అవమానించే తీరుగా రాజయ్య నీమాటలున్నాయని భేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎక్కడో.. ఫ్లెక్సీలలో దేవాదుల సృష్టికర్తని అభిమానులు రాస్తే, చూసి జీర్ణించుకోలేక ఎన్ కౌంటర్ల సృష్టికర్తని పలుకుతున్నావే.. తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాదాపు పదేళ్లుగా మంత్రిగా చేశానే గానీ, సీఎంనో, హెూం మంత్రిగా తను చేసింది కాదని, లా అండ్ ఆర్డర్ ప్రభుత్వ విధానపరమైన అంశాలు ఉంటాయని, ప్రజల మేలు మేరకు అలాజరిగిందని, ఆమాటకొస్తే రాష్ట్రంలో 2004-14 మధ్యలో అత్యధికంగా ఎన్‌కౌంటర్లు జరిగాయని, వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు నక్సలైట్లను చర్చలకని పిలిచి, మభ్యపెట్టి, ప్రలోభపెట్టి, ఆచూకీ తెలుసుకొని దారుణంగా ఎన్ కౌంటర్లు చేసిన ప్రభుత్వం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఆనాటి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్నది నిజం కాదాలని, అప్పుడు జరిగిన ఎన్ కౌంటర్లకు నువ్వు బాధ్యత వహిస్తే, ఆనాటి ప్రభుత్వంలో ఉన్నప్పుడు జరిగిన ఎన్ కౌంటర్లకు తాను బాధ్యత వహిస్తానని బాధ్యతారహితమైన ప్రకటన మానుకోవాలని హితవు పలికారు. ఇతర పట్టణాలు, దేశాల్లో తనకు ఆస్తులున్నట్టు ఆరోపిస్తున్నారని, నీ దగ్గర సమాచారం ఉంటే నా ఆస్తుల వివరాలు ప్రకటిస్తే నియోజకవర్గం దళితబిడ్డలకు రాసిస్తానని స్పష్టం చేశారు. కడియం చేసిన అభివృద్ధి లేదని మాట్లాడటం కాదు.. నీ తలాపున ఉన్న రిజర్వాయర్ కనబడడం లేదా... 132 కెవి సబ్ స్టేషన్, గురుకుల పాఠశాల, శివుని పల్లిలో జూనియర్ కళాశాల, ఉప ముఖ్యమంత్రిగా ఉండి, ఏడు కోట్ల మంజూరీతో పాలిటెక్నిక్ కళాశాల తాను చేసిన అభివృద్దని, పాత నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామంలోనైనా తను చేసిన పనులు లేవో నిరూపించాలని, రాఘవపూర్ లో ఇండ్లు, మోడల్ కాలనీ కనిపించడంలేదాని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఇన్ని రిజర్వాయర్లని చెప్పుకుంటున్న రాజయ్యా... వాటిల్లో ఎంత స్టోరేజీ, అసలు టీఎంసీ, సీఎంఎఫ్, డి క్యూసెక్కు అంటే తెలుసాని, ఎందుకు ఈ తీరుగా మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్, అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ ఇస్తున్నా, 9ఏండ్లుగా కనబడలేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాజయ్యకు నేనంటే భయం కాబట్టి పార్టీ, అధికారిక, ఆత్మీయ సమావేశాలకు పిలవడని, జడ్పీ వివిధ సమావేశాలకు కూడా రావడంలేదని కార్యకర్తలు, అభిమానులంటూ, ఆత్మగౌరవం లేని ప్రతి ముఖంగా వెల్లడించినట్లు తెలిపారు. నన్ను పిలిస్తే కదా వచ్చేదని, ఒకవేళ నేనోస్తే... నీ పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో భారీబహిరంగ సభలో, ప్రజాస్పందన తనకు ఏ విధంగా ఉందో అందరూ చూశారని.. అవినీతిపరున్నైతే ఆ స్పందన ఎలా వచ్చిందో చెప్పాలని అన్నారు. తను ఎమ్మెల్యే గా ఉండి ప్రయివేట్ స్థలం కొని, ఎన్నో కుటుంబాలకు పక్కా ఇండ్లు, స్థలాలు, ఆర్థిక భరోసా, పథకాలు అందించినట్లు తన వద్ద లెక్కుందని పేర్కొన్నారు. ఈమూడు దశాబ్దాల కాలంలో ఒక్కరినైనా మోసం చేసి పనిచ్చి పదవిచ్చి, ప్రభుత్వ పథకమిచ్చి డబ్బులు తీసుకున్నట్లుగా నిరూపిస్తే తాను పోటీకే రానని... నాతో ఉన్నవాళ్లు కడుపు కట్టుకొని పనిచేస్తున్నారని అన్నారు. ప్రతీసారి స్టేషన్ ఘన్ పూర్ పతాక శీర్షికలో ఉంటుందని, మంచి పనులు చేయడం వల్ల కానేకాదని, ప్రజలు తమ ఎమ్మెల్యే ఎవరంటే ఏం చెప్పాలో సిగ్గుపడే పరిస్థితి నెలకొందన్నారు. దళితుల పట్ల ప్రేమగా మాట్లాడుతున్న రాజయ్య దళితులకు బీ ఫాంలు, పదవులు, దళిత బంధు పేరిట వందలాది పేదదళితుల దగ్గర డబ్బులు వసూలు చేయలేదా... పేద బిడ్డలు ఆభరణాలు, ఆస్తులు కుదువ పెట్టి దళిత బంధు వస్తదనే ఆశతో చేస్తే, వాళ్ళ పరిస్థితిని ఏంటో ఒక్కసారైనా ఆలోచించావా అని, అవసరమొస్తే నీ దగ్గర మోసపోయిన వాళ్ళను ఓ రోజు తీసుకొస్తానని కూడా అన్నారు. దిగజారుడు రాజకీయాలు చేయొద్దని నాకు భయపడితే సరే నా బిడ్డకు కూడా భయపడడం ఎందుకోనని ఏనాడైనా ఈ ఘనపూర్ కి వచ్చిందా.. టికెట్ ఏమైనా కావాలి అని అడిగిందా? అమ్మాయిని చూసి భయపడటమేంటని, రాజకీయాలు చేయడం తగదని, విమర్శలు రాజకీయం నాతో చేయమని నీ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ప్రజలు నీతో ఉన్నప్పుడు భయమెందుకని, పార్టీ ప్రజాభిప్రాయం మేరకు టికెట్ ఇస్తుందని, పల్లెనిద్రలంటే ప్రజలెందుకు నిలదీశారని ప్రశ్నించారు. రాజకీయాల్ని రాజకీయంగా చేద్దామని, కుటుంబాన్ని, ఆడపిల్లల్ని అడ్డుపెట్టుకోవడం క్షేమం కాదన్నారు. ప్రజలలో ఉండి మంచి పేరు తెచ్చుకొని, మరలా టికెట్ తెచ్చుకో, గెలవమని సూచించారు. ఎమ్మెల్యే టిక్కెట్టు కేసీఆర్ దే నిర్ణయమని, అనవసరమైన ఆరోపణలు తగదని,తను పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశానుసారం నియోజకవర్గంలో ఎవ్వరికి టికెట్ ఇచ్చినా వందకు వందశాతం ప్రజలందరి సహకారంతో పార్టీ శ్రేణుల కృషితో మరొకసారి గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పాల్గొన్నారు.



లింగంపల్లి ప్రాజెక్టు కట్టలే.. తానైతే ఇల్లు కట్టుకున్నాడు

రేవంత్‌తో కడియం ఎమ్మెల్యే టికెట్లు కోరుతున్నడు
దళిత సంఘాలు కడియం కులంపై చర్చ చేయాలే
మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కడియం శ్రీహరి చిల్పూర్ మండలం లింగం పల్లి ప్రాజెక్టు కట్టలే.. కానీ ఆపేరుతో తానైతే ఇల్లు కట్టుకున్నాడనిమాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా రాజయ్య ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం లోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే సహకారంతో మొదటి విడత లబ్దిదారులు, మినీ డైరీ పథకంతో పాడిగేదెలు పొందిన లబ్దిదారులు మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన కతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదళితులను నావరకే వదిలి పెట్టలేదని, ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎంపీ పసునూరి దయాకర్ ను ఇబ్బందులకు గురి చేస్తూ, స్వయంగా తననైతే రాసిరంపాన పెడుతున్నారని, కడియంకేమో ఘన్ పూర్ టిక్కెట్టు, తన కూతురు కావ్యకు వర్ధన్న పేట టిక్కెట్టు కావాలని కాంగ్రెస్ పార్టీ రేవంత్ తో కావాలని మాట్లాడినట్టు ఇప్పుడిప్పుడే సమాచారం బయటకొస్తుందని, ఏ పార్టీకైనా పో .. అని అన్నారు.బీఆర్ఎస్ లో ఉండి ప్రభుత్వం చేపట్టే సంక్షేమపార్టీ వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, ఒంటెద్దు పోకడతో.. ఎవరికీ తెలియకుండా ప్రొసీడింగ్స్ ఇస్తూ తనను మంచిగా చూసుకోమని తన క్యాడర్‌తో చెబుతున్నాడని అన్నారు.నియోజక వర్గ కేంద్రంలో మహనీయుల విగ్రహాలు తానే నెలకొల్పానని అన్నారు.. దళితుడిగా చెప్పుకొని దళిత దొరగా ఏలుతూ, దళితుల ఎదుగుదలకు ఏ ఒక్క కార్యక్రమం చేపట్టలేదని దుయ్యబట్టారు. 14 సంవత్సరాలు కేబినెట్ మంత్రిగా ఉండి చేయకుండా, ఇప్పుడేమో ఎమ్మెల్యే, లేదంటే మంత్రిగా వచ్చి చేస్తానని అంటున్నాడని అన్నారు. రాజకీయ జన్మనిచ్చిన ఘనపురం గా చెప్పుకునే కడియం చేసిన అభివృద్ధి ఏమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంతో దళితులను ఉన్నతులుగా చేయాలని ఆపథకాన్ని పారదర్శకంగా వంద మందికి అందిచినట్లు పేర్కొన్నారు. కడియం 60 ఏళ్ల నుండి ఎస్సీ రిజర్వేషన్ లో ఉండి, హక్కులను వాడుకుంటూన్నారని, ఈమధ్య ఆయనపై సర్వేలు జరిగాయని, మొదుంపల్లి నర్సింహులు, మందకష్ణలు అనేకసార్లు బైండ్ల అని చెప్పుకుంటున్నాడని అన్నారని, వాళ్ళ అమ్మ పద్మశాలి దళిత సంఘాలన్నీ ఏకంగా దుర్వినియోగమవుతున్న రిజర్వేషన్ పై చర్చ జరగాలని అంబేద్కర్ సాక్షిగా పిలుపునిచ్చారు. సామాజికంగా ఆలోచించినప్పుడు తానేంటో నిజం నిరూపించుకోవాల్సిన అవసరముందని, వైస్రాయ్ వేదికగా చంద్రబాబు నాయుడు, ఎన్టీ రామారావుకి వెన్నుపోటు పొడిస్తే ఆయన వెంట ఉన్న కడియం ఏం చేశావో ఉమ్మడి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో పాల్గొని ... దళిత బిడ్డలు ఎదిగితే ఇబ్బందులు గురి చేసే వాడని ఏ దళితున్ని ఓర్వలేదని అన్నారు. వాటికి పదవులు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని అన్నారు. 14 ఏళ్లుగా నియోజక వర్గం ... కడియం శ్రీహరి హయాంలో స్టేషన్ ఘనపూర్ కు ఒరిగిందేమీ లేదని అన్నారు. కెసిఆర్ తో సన్నిహితంగా ఉంటే తనకున్న ఎమ్మెల్సీ తో మంత్రి అవ్వొచ్చునని అన్నారు. 2008,2009 లో ఎమ్మెల్యేగా ఉండి, కేబినెట్ మంత్రిగా చేసినొన్ని ఏం చేయాలే.. అని తప్పించుకున్నావని, ఉపముఖ్యంత్రిగా మూడున్నర ఏండ్లలో మరలా తప్పించుకుని, ఇప్పుడేమో ఎమ్మెల్యే కావాలని సాటుమాటు మీటింగులు పెడుతున్నాడని, ఏం చేద్దామని ఘన్ పూర్ ను చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. దళిత సంఘాలు చర్చించి నిజాలు నిగ్గుతేల్చాలని కోరారు. డిప్యూటీ సీఎం గా తాను మెగా లెదర్ పార్కు ఏర్పాటుకు తప్పక కషి చేస్తానని, ఆనాడే రావాల్సి ఉండే కానీ, కేంద్ర బీజేపీ వివక్షతో ఆలస్యమవుతుందని అన్నారు.తెలంగాణ మోడల్ ప్రభుత్వం రావాలని దేశ ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఏదేమైనా కేసీఆర్ అక్కడా.. రాజన్న ఇక్కడా అని సంబోధించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపిపి కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, సర్పంచులు సురేష్ కుమార్, శ్రీలత, ఆనందం, ఎంపిటిసిదయాకర్, ఈనుగాల రజిత రాజిరెడ్డి, గుర్రం రాజు, గన్ను నర్సింహులు, భాగ్య లక్ష్మి మండల అధ్యక్షుడు గణేష్, వారాల రమేష్, ప్రసాద్, మల్లేశ్, అశోక్, గాదె రాజు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



డోర్నకల్ నియోజకవర్గం వెనుకబడడానికి ముఖ్యకారకుడు ఎమ్మెల్యే రెడ్యా

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గం వెనుకబడి పోవడానికి ముఖ్యకారకుడు ఎమ్మెల్యేల రెడ్యానాయక్ అని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, పిసిసి సభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూగత 40 సంవత్సరాల డోర్నకల్ నియోజకవర్గ చరిత్రలో డోర్నకల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్నాయక్ ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయారు. డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో మోడల్ కూరగాయల మార్కెట్‌ను త్వరగా నిర్మించాలి. ఇప్పుడేమో డోర్నకల్ మున్సిపాలిటీ ఊరు అవతల మోడల్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పడం సరికాదు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికార ప్రజా ప్రతినిధులు కళ్ళు తెరవాలి. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ బాధపడుతున్న కూరగాయల మార్కెట్, చిరు వ్యాపారుల ఇబ్బందులను తొలగించాలి. నామీద తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు. అలాగే మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో చిరు వ్యాపారుల దగ్గర నుంచి వసూలు చేస్తున్న డబ్బులు అక్రమ వసూళ్లను ఆపాలి. ఆఅక్రమ వసూళ్ల డబ్బులు ఎవరి జేబులోకి పోతుందో దీనికి సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యే మీ వయసు మీద పడింది. మీమైండ్ దొబ్బింది. ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేయండి. డోర్నకల్ మున్సిపాలిటి కేంద్రంలో మార్కెట్ యార్డ్ ను త్వరగా నిర్మించండి. ఈసారి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా అధిక మెజార్టీతో ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పుస్తక పఠనంతో మానసిక వికాసం

నవతెలంగాణ-పెద్దవంగర

పుస్తక పఠనంతో విద్యార్థుల్లో విజ్ఞానాభివృద్ధితోపాటుగా, మానసిక వికాసం, మేథోసంపత్తి వృద్ధి చెందుతుందని నోడల్ ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు భిక్షపతి అన్నారు. పుస్తక పఠనోత్సవంలో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులచే గ్రంథాలయంలోని పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రంథాలయాలు విద్యార్థుల పాలిట దేవాలయాలుగా అభివర్ణించారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. పుస్తక పఠనం యొక్క ఉద్దేశం విద్యార్థులలో బుద్ధి వికాసము, వివేచన, వివేకం సృజనాత్మక ఆలోచనలను విస్తృతం కావడానికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌కుమార్, క్షీరసాగర్ రవికుమార్, రామ్మోహన్, నరసింహారావు, రత్నం, శ్రీనివాస్, సునీత రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

తెలంగాణ క్రీడా స్కూల్ కేసముద్రం , ఇనుగుర్తి మండలాల సెలక్షన్స్‌లో జడ్పీహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్‌లో జరిగాయి, ఈసెలక్షన్స్‌లో కేసముద్రం మండలం నుండి 40 మంది, ఇనుగుర్తి మండల్ నుండి 25 మంది పాల్గొన్నారు. 9 అంశాలు ఈ సెలక్షన్స్ నిర్వహించారు. మండల, విద్యశాఖాధికారి డి.శ్రీదేవి ఆదేశాల మేరకు జెడ్పీ హై స్కూలు ప్రదానోద్యాయూరాలు శాంతకుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని మండల్ ఫిజికల్ డైరెక్టర్ జి.నాగయ్య, పీఈటీ లు పి.రామయ్య, కె.రాజేందర్, కె. శంకర్, భిక్షపతి, ఎండీ. నసీరుద్దీన్, ఎస్.మధుకర్, కవిత లు ఈ సెలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు.

ముత్తిరెడ్డి మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ముచ్చటగా మూడోసారి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొంది ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ బీఆర్ఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం నుండి కోరుమురవెల్లి దేవస్థానం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ యువజన బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుండి షామీర్‌పేట, బచ్చన్నపేట చేర్యాల మీదుగా మల్లికార్జున స్వామి సన్నిధికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు మల్లి, రాజు, కర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అఖండ విజయంతో మూడోసారి గెలుపొందనున్నట్లు జోస్యం తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు మామిడాల రాజు, ఉడుగుల నరసింహులు, తిప్పారాపు విజయ్, మంగ రామకష్ణ , లెనిన్, దేవునూరి సతీష్, ఇరుగు యాకన్న, వాసం యాకూబ్ కన్నారాపు ఉపేందర్, వాసం యాకుబ్, బక్క రవి, తుంగ సతీష్, మచ్చ కుమార్, బక్క లక్ష్మణ్, సందీప్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చించాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసిఆర్ నాయకత్వంలో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని, అభివద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చించాలని జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై రవి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సహకరించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. సీడీపీఓ వ్యవహార శైలిపై ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమాలైనా సమాచరం ఇవ్వదని, ఇష్టారీతిన వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరలా ఏలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. అన్ని శాఖల నివేదిక సంబధిత అధికారులు చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ, వైస్ ఎంపీపీ చల్లసుధీర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎంపీ సుధీర్, మండల ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా అశోక్‌గౌడ్

నవతెలంగాణ-తొర్రూరు

కౌండిన్య సహకారపరపతి సంఘ నూతన అధ్యక్షులుగా నాగపురి అశోక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈమేరకు గౌరవ అధ్యక్షులు శామకూరి ఐలయ్య గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ లు సోమవారం ప్రకటించారు. కౌండిన్య సహకార పరపతి సంఘం 10వ వార్షిక సమావేశం డివిజన్ కేంద్రంలోని సాయిరాం జూనియర్ కళాశాలలో నిర్వహించారు. సంఘ అధ్యక్షులు పులిముత్తి లింగంగౌడ్ అధ్యక్షతన ఈవార్షిక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నాగపురి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కుంభం మహేష్‌కుమార్‌గౌడ్, కోశాధికారిగా ఫరీదుల వెంక టేశ్వర్లుగౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా అధ్య క్షుడిగా ఎన్నికైన నాగపురి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గౌడన్నల అభ్యున్నతికి తెలం గాణ ప్రభుత్వం కషిచేస్తున్నదని తెలిపారు. గౌడ సమాజాభివృద్ధికి ఇతోదికంగా సహాయం చేస్తూ గౌడ్‌ల అభ్యున్నతికి తోడ్పడుతామన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్య కమంలో గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్‌గౌడ్, గౌడ సహకార పరపతి సంఘ అధ్యక్షులు

పున్నమి వెన్నెల ముఖచిత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-దంతాలపల్లి

హైదరాబాద్ అబిడ్స్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియం హాల్ నందు శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో 121వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మెన్ ప్రముఖ సాహితీ వేత్త జూలూరి గౌరీశంకర్ శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ గుర్రం జాషువ అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమంద ప్రతాప్ హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం కవి సమ్మేళనం జరిగింది. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన యువకవి చిర్ర సతీష్ రాసిన పున్నమి వెన్నెల (కవిత్వం) పుస్తక ముఖచిత్రాన్ని శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గుర్రం జాషువ అవార్డు గ్రహీత డా. కత్తిమండ ప్రతాప్ చేతులమీదుగా ఆవిష్కరించారు. సామాజిక ఇతివృత్తాలే కవితా వస్తువులుగా సమాజానికి ఆదర్శంగా అందమైన వర్ణనలతో తన తొలి పుస్తకం పున్నమి వెన్నెల ఉంటుందని కవి చిర్ర సతీష్ తెలిపారు. ఈకార్యక్రమంలో అంతర్జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి జాతీయ ఉపాధ్యక్షురాలు చిట్టె లలిత , జాతీయ కార్యదర్శి ఈశ్వరి భూషణం, మహబూబాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సాయి కిరణ్‌తో పాటు పలువురు సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన నూతన మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మండలా స్థాయి అధికారులైన తహసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో శేషాద్రి మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛ అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు డిసిసి అధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి సోమవారం తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, కిసాన్ మండల అధ్యక్షులు పూర్ణ చందర్, శ్రీరామగిరి గ్రామమాజీ ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్, ఓబిసి మండల అధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, సీనియర్ నాయకులు గడ్డం అరుణ్ కుమార్ తా రసింగ్‌బావి, గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు యాకూబ్ అధ్యక్షులు పయ్యాల భిక్షం కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కిషన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

తాళ్లపెల్లి హేమాద్రిగౌడ్, కౌండిన్య పరపతి సంఘ ప్రధాన కార్యదర్శి గడిల మహేందర్‌గౌడ్, సర్దార్‌సర్వాయిపాపన్నగౌడ్ అసోసియేషన్ అ ధ్యక్షులు కోటగిరి కుమార్‌గౌడ్, న్యాయసలహాదారులు బండపల్లి వెంకన్న గౌడ్, గౌడనాయకులు కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శిగా కోట సుధాకాంత్

నవతెలంగాణ-బయ్యారం

బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) మండల అధ్యక్షులు కొత్త వినయ్‌బాబు ఆధ్వర్యంలో మండల బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శినీ, మండల) సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌ని ఎన్నుకోవడం జరిగింది. జగ్గతండా గ్రామపంచాయతికీ చెందిన కోట సుధాకాంత్‌ను మండల బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ఇర్సులాపురం గ్రామ పంచాయతీకీ చెందిన కేదాస్ గిరిబాబును మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా (బిటిసిల్) నియమించడం జరిగింది. ఈమేరకు బీఎస్పీ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ కోట సుధాకంత్,ఎ కేదాస్ గిరిబాబుకు బీఎస్పీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యవర్గ సభ్యులు బౌర్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఎస్పీ పార్టీ మహిళా కన్వీనర్ నాయకురాలు రమణి, ఇల్లందు మహిళా కన్వీనర్ శశికళ, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి ధారావత్ ప్రతాప్, నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఎస్పీ పార్టీ కార్యదర్శి కాంతారావు, గార్ల మండలం అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.